f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | సోమవారం • 12-06-2023 • సంపుటి:7 • సంచిక: 158 • పేజీలు:8 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, సోమవారం, తిథి : నవమి ఉ.10.35 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర , మ : 01.49 వరకు, వర్జ్యం: ఉ.01.41-03.16 వరకు, దుర్ముహూర్తం: మ.12.41-01.34 వరకు, రాహుకాలం: ఉ.07.22-09.00 వరకు

## జాతీయ శిక్షణ సదస్సును ప్రారంభించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, జూన్ 11 : దేశ రాజధాని ఢిల్లీలో మొట్టమొదటి జాతీయ శిక్షణ సదస్సు (నేషనల్ ట్రైనింగ్ కాంక్లేవ్)ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఆదివారం అంతర్జాతీయ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ వద్ద దేశవ్యాప్త పౌర సేవకుల కోసం శిక్షణా మౌలికసదుపాయాలను బలోపేతం చేసే లక్షంతో ప్రభుత్వం ఈ జాతీయ శిక్షణా సదస్సును ప్రారంభించింది. పౌర సేవకుల సామర్థ్యాన్ని బలోపేతం చేయాలనే లక్షంలో భాగంగా ఈ సదస్సు నిర్వహించారు. పాలనా ప్రక్రియ, విధాన అమలు మెరుగుపర్చడమే లక్షమని ప్రధాని లక్ష్యంగా ఉంది.

## వియత్నాంలో సిపిఎం బృందం పర్యటన



హనోరు, జూన్ 11 : వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం మేరకు సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి నేతృత్వంలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యుల బృందం ఆ దేశంలో పర్యటించింది. ఈ బృందంలో హిరాలాల్ యాదవ్, దేవ్లీనా హేబ్రామ్, సిఎస్ సుజాత, ..మిగతా 2లో



# ఈతరం పిల్లలకు గ్లోబల్ చదువులు

నేటి నుంచే 'జగనన్న విద్యా కానుక'

నైపుణ్యాలను పెంచేందుకు ప్రణాళిక : సీఎం జగన్

ఉన్నతాధికారులు, గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో వర్కింగ్ గ్రూపు ఏర్పాటు

వర్కింగ్ గ్రూపులో మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, ఇంటెల్, నాస్కాం ప్రతినిధులు

ఈమేరకు జీవో జారీచేసిన ప్రభుత్వం

జులై 15, 2023 నాటికల్లా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న వర్కింగ్ గ్రూపు

వివరాలు.. 2లో



## ఈజిప్టులో పర్యటించనున్న ప్రధాని మోడీ..

### వ్యవసాయ ఎగుమతుల సహా వివిధ అంశాలపై ఒప్పందం..

### అరబ్ దేశాల్లో బలమైన ఉనికిని భారత్ కోరుకుంటోంది

న్యూఢిల్లీ, జూన్ 11 : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెలలోఈజిప్ట్‌లో పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసితో చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో ఇరు నేతల మధ్య పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. పరిశ్రమలు, ఉగ్రవాదం, రక్షణ వంటి అనేక అంశాలతో పాటు రెండు దేశాలు వ్యవసాయంపై కూడా ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పదం దేశంలో వ్యవసాయ భవి ష్యత్తును మార్చగలదని అంటున్నారు. వాస్తవానికి ఈ ఏడాది జనవరిలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసి ముఖ్య అతిథిగా వచ్చినప్పుడు..ఈజిప్టు-భారత్ సంబంధాలను బలోపేతం ..మిగతా 2లో



## రోజులు దగ్గరపడ్డాయి

బిజెపికి కేజ్రీవాల్ హెచ్చరిక

కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

ఈరోజు ఢిల్లీ.. రేపు ఇతర రాష్ట్రాల పైనా... 2

# నేటి నుండి బడి గంట



## విద్యార్థులపై మోయలేని భారం

వేసవి సెలవులకు సెలవు

ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల నమోదు

అధిక మొత్తం వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలు

నత్త నడకన నాడు నేడు

నిధుల కొరతతో సతమతమవుతున్న నాడు నేడు

అసంతృప్తితో ఉపాధ్యాయులు

కర్నూలు, జూన్ 11, మనం బ్యూరో :

సుమారు నెల రోజులకు పైగా ఆటపాటలతో హాయిగా జీవనం సాగించిన విద్యార్థులు నేటి నుండి పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. 42 రోజుల పాటు సెలవు దినాలు గడిపిన కొంతమంది చిన్నారి విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సతా యిస్తున్నాడంతో వారిని పాఠశాల చేర్పించేందుకు తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 30 తేదీ వరకు పాఠశాలలు నిర్వహించారు. ఆ తర్వాత మే 1వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించింది. జూన్ 12వ తేదీ నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతోంది. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. విద్యార్థులకు 12వ తేదీలోగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూలు బ్యాగులు, ..మిగతా 2లో

## స్కూలు పునః ప్రారంభం 2



## గుడ్లు తేలేస్తే ఎలా?

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ట్వీట్

వివరాలు.. 2లో



## ఉచితంగా చలో చలో !

కర్ణాటకలో 'శక్తి యోజన' ప్రారంభం

స్వయంగా టిక్కెట్లు అందజేసిన సిద్దరామయ్య 2

మేం వాగ్దానం చేసిన ఐదు హామీల్లో నాలుగు హామీలు మహిళా సాధికారత లక్ష్యంగా ఉన్నాయి : సీఎం

# ఓ వైపు ఏర్పాట్లు.. మరోవైపు ఆంక్షలు..

పవన్ కళ్యాణ్ వారాహి యాత్రపై సస్పెన్స్..

వైసీపీ-జనసేన నేతల మధ్య సాగుతున్న మాటల యుద్ధం..

వివరాలు.. 2లో





## మళ్లీ పెరిగిన టోల్ ట్యాక్స్..

అమల్లోకి కొత్త ధరలు

రోజూ 30 నుంచి 35 వేల వాహనాలు 2



# జగన్ హయాంలో ఏపీ అప్పులమయం

విశాఖ సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

ఆయన నాలుగేళ్ల పాలనంతా అవినీతే

రైతు ఆత్మహత్యల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానం

విశాఖపట్నం, జూన్ 11 (మనం న్యూస్) : ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ అప్పుల మయంగా మారిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వి మర్శించారు. ఎపిలో గత ..మిగతా 2లో



## రైతులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం

సీమ రైతులకు నీరిస్తే బంగారం పండిస్తారు

పాదయాత్రలో నారా లోకేష్

కడప, జూన్ 11 (మనం న్యూస్) :

జగన్ పాలనలో రైతులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో ఇబ్బంది పడుతున్నారనిటిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. వాటి ధరలూ విపరీతంగా పెరిగిపోయాయన్నారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర ఆదివారానికి 123 రోజుకు చేరుకుంది. కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలోని నదియాబాద్ విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర సోమేశ్వరపురం, ఎర్రబల్లె, అప్పరాజుపేట, రాజుపాలెం, వెంకటశెట్టిపల్లి, కొంగలవీడు, శివరాంనగర్, శంకరాపురం క్రాస్, చింతలచెరువు క్రాస్, బయ్యనపల్లి, అబ్బాసాహెబ్, ..మిగతా 2లో


### మంచిమాట

జీవితంలోని కొన్ని క్షణాలు జ్ఞాపకాలుగా మారినపుడు పడే బాధ చాలా కష్టమైనది, మనతో ఉన్నప్పుడే వాటి విలువను గుర్తించాలి.

శుభోదయం

## నైరుతి పలకరింపు

ఐదు రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరణ




అమరావతి, జూన్ 11 (మనం న్యూస్) : గతంలో ఎనుడూ లేనివిధంగా ఎండల తీవ్రత, వడగాల్పులతో తీవ్ర ఇబ్బందులకు గురైన రాష్ట్ర ప్రజలకు చల్లని కబురు అందింది. ఎట్టకేలకు నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నెల 8న కేరళను తాకిన నైరుతి పవనాలు రాష్ట్రంలోకి ఆదివారం నెల్లూరు జిల్లా శ్రీహరికోట ప్రాంతం వద్ద ..మిగతా 2లో

## ల్యాండ్ స్కామ్ అంటే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణే

మాజీ మంత్రి పేర్ని నాని

తాడేపల్లి, జూన్ 11 (మనం న్యూస్) : ల్యాండ్ స్కామ్ అంటే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణే అని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. 2014లో ఏర్పడిన టీడీపీ-బీజేపీ ప్రభుత్వంలో రూ.4వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో నడ్డాకే తెలియాలని ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు ..మిగతా 7లో



## ఈజిప్టులో పర్యటించనున్న ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

చేసే విధంగా ఇరు దేశాల నేతల మధ్య ఒప్పందం కుదిరింది. అరబ్ దేశాల్లో బలమైన ఉనికిని భారత్ కోరుకుంటోంది. అదే సమయంలో సూయజ్ కెనాల్ చుట్టూ భారత్ భారీ పెట్టుబడులను పెట్టాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో మనదేశానికి ఈజిప్టు సహకారం అవసరం.

**జూన్ 24-25 తేదీల్లో కైరోలో పర్యటించనున్న ప్రధాని మోడీ**

ఈ నెల 24, 25 తేదీల్లో ప్రధాని మోడీ ఈజిప్ట్ రాజధాని కైరోలో పర్యటించనున్నారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో ఉగ్రవాద నిరోధానికి ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చ జరుగుతుంది. రక్షణ పరిశ్రమ, భద్రత, ఇంధన రంగానికి సంబంధించి కూడా చర్చలు జరగనున్నాయి. ఏది ఏమైనా గత రెండేళ్లుగా ఇరు దేశాలు రక్షణ రంగంలో బలంగా పనిచేస్తున్నారు. భారత్, ఈజిప్టు కలిసి సైనిక విన్యాసాలు కూడా చేశాయి.

**మారనున్న వ్యవసాయ రంగ పరిస్థితి..**

ప్రధాని మోడీ చేపట్టిన ఈజిప్టు పర్యటన వ్యవసాయ రంగానికి అత్యంత ముఖ్యమైనదిగా తెలుస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత మన దేశం భారీగా గోధుమలను ఎగుమతి చేస్తోంది. గోధుమల కొనుగోలుదారు దేశాల్లో ఈజిప్టు ప్రధాన దేశం. ఈ నేపథ్యంలో ఈజిప్టు పర్యటనలో ప్రధాని మోడీ, అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసిల మధ్య భారతీయ వ్యవసాయ వస్తువుల ఎగుమతి పెంపుపై ఒక ఒప్పందం కుదుర వచ్చని భావిస్తున్నారు. అంతేకాదు భారతదేశం-ఈజిప్ట్ వ్యవసాయ ఒప్పందంపై సంతకం చేయవచ్చు. ఈ ఒప్పందంలో, వ్యవసాయ పద్ధతులను పంచుకోవడంపై గరిష్ట ప్రాధాన్యత ఉంటుంది. వ్యవసాయ రంగంలో అవలంబించాల్సిన ఉత్తమ కార్యకలాపాలను రెండు దేశాలు పంచుకోనున్నాయి. భారతదేశం, ఈజిప్ట్ రెండూ దీని ప్రయోజనాన్ని పొందుతాయి. వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు ఇది దోహదపడుతుంది.

## ఉచితంగా చలోచలో !

బెంగళూరు : కర్ణాటకలో మహిళలు రాష్ట్ర ప్రభుత్వ రవాణాకు సంబంధించిన బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే పథకం ఆదివారం నుంచి అమల్లోకి వచ్చింది. 'శక్తి యోజన' పేరిట ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదివారం నాడు స్థానిక విధానసభ సమీపంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, రాష్ట్ర రవాణా మంత్రి రామలింగా రెడ్డి తదితరులు పాల్గన్నారు. ధర 'సున్నా'గా ఉన్న టిక్కెట్లను మహిళా ప్రయాణికులకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా అందజేశారు. ఐదుగురు మహిళలకు 'శక్తి స్మార్ట్' కార్డులను కూడా ఆయన అందచేశారు. దీంతో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు ప్రధాన హామీల్లో 'శక్తి యోజన' ఒకటి. ఈ ఉచిత ప్రయాణ పథకం వల్ల ప్రతి రోజూ 41.8 లక్షల మహిళా ప్రయాణికులు లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.4,051.56 కోట్లు ఖర్చు చేయనుంది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి రాష్ట్ర పరిధుల్లో అమల్లోకి వచ్చిన ఈ పథకం కేవలం కర్ణాటక మహిళలకు మాత్రమ్మే వర్తిస్తుంది. పథకం ప్రయోజనాలు అందుకునేందుకు మహిళలు 'సేవా సింధు' అనే ప్రత్యేక వెబ్ పోర్టల్లో ద్వారా నమోదు చేసుకోవాల్సివుంటుంది. లబ్దిదారులకు 'శక్తి స్మార్ట్'లు అందజేస్తారు. అవి చూపించి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చు.

## మళ్లీ పెరిగిన టోల్ ట్యాక్స్..

న్యూఢిల్లీ : హైవేపై ప్రయాణిస్తున్న వాహనదారులకు పెద్ద షాక్. టోల్ టాక్స్ నిబంధనలలో ఇప్పుడు కొన్ని మార్పులు చేయనున్నట్లు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో టోల్ టాక్స్ ఛార్జీలను పెంచవచ్చు. మొత్తం మీద మీరు టోల్ ద్వారా వెళితే, మీరు మునుపటి కంటే ఎక్కువ నగదును వదిలించుకోవాల్సిందే. ఢిల్లీ డెహ్రాడూన్ జాతీయ రహదారిపై మరోసారి టోల్ ట్యాక్స్ పెంచేందుకు సన్నాహాలు ప్రారంభించారు. గతంలో టోల్ ట్యాక్స్ మొత్తం 3 సార్లు పెంచారు. దీని తర్వాత మరోసారి జూలై 1 నుంచి టోల్ ట్యాక్స్ పెంచేందుకు టోల్ ప్లాజా సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ నుండి గ్రీన్ సిగ్నల్ పొందడానికి వేచి ఉంది.

**రోజూ 30 నుంచి 35 వేల వాహనాలు**

ఎన్‌హెచ్-58లో మీరట్లోని శివయ్యా గ్రామ సమీపంలోని పశ్చిమ యూపీ టోల్ ప్లాజా వద్ద టోల్ టాక్స్ వసూలు కింద.. కార్లు, జీపులకు కనీసం రూ. 10, బస్సు-ట్రక్కులకు రూ. 15, మల్టీ-యాక్సిల్ వాహనాలకు రూ. 30వరకు పెంచే యోచనలో ఉంది. సమీప గ్రామాల ప్రజలపై ప్రస్తుతం ఉన్న స్థానిక పన్నును పెంచే యోచనలో ఉంది. ప్రస్తుతం రూ.5 ఉన్న లోకల్ ట్యాక్స్ రూ.25 నుంచి రూ.30కి పెంచేందుకు నిర్ణయించినట్టు తెలుస్తోంది. వెస్టర్న్ టోల్ ప్లాజా నుంచి రోజుకు 30 నుంచి 35 వేల వాహనాలు బయల్దేరుతున్నాయి. వారాంతాల్లో ఈ సంఖ్య 40 వేలు లేదా అంతకంటే ఎక్కువ పెరుగుతుంది.

**గతేడాది కూడా టోల్‌ను పెంచారు**

టోల్ ప్లాజాపై పన్ను పెంచే నిబంధన లేదని టోల్ యాజమాన్యం చెబుతోంది. జూలై 2022లో టోల్ ట్యాక్స్ కూడా పెంచబడింది. కార్, జీపు పన్ను 95 నుండి 110కి, బస్-ట్రక్కు 335 నుండి 385కి, మల్టీ-యాక్సిల్ వాహనంపై 585 నుండి 620 రూపాయలకు పెంచబడింది. స్థానిక పన్నును కూడా 20 నుంచి 25 రూపాయలకు పెంచారు. టోల్ కంపెనీతో సంబంధం ఉన్న వ్యక్తులను వివరణ కోరగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం దృష్ట్యా టోల్ కూడా పెరిగిందని సమాధానం ఇచ్చారు.

టోల్ కంపెనీ నుంచి అందిన ప్రతిపాదిత రేట్ల ప్రకారం ఇప్పటి వరకు కార్-జీప్ 110, బస్-ట్రక్ 385, మల్టీ యాక్సిల్ వెహికల్ 620, లోకల్ ట్యాక్స్ రూ.25 వసూలు చేశారు. అయితే జూలై 1 నుంచి కారు-జీప్ 120, ట్రక్-బస్ 400, మల్టీ-యాక్సిల్ వాహనం 650, స్థానిక పన్ను 30 వసూలు చేసే యోచనలో ఉంది.

## వియత్నాంలో సిపిఎం బృందం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

జోగేంద్ర శర్మ ఉన్నారు. పర్యటనలో భాగంగా వియత్నాం కమ్యూనిస్టు పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు, ఆ పార్టీ శాశ్వత కార్యవర్గ సభ్యులు రువాంగ్ థ మాయితో సమావేశమయ్యారు. రువాంగ్ ఈ పదవిని చేపట్టిన తొలి మహిళగా గుర్తింపు పొందారు. హనోరులోని హోచిమిన్ మ్యూజియాన్ని, నివాసాన్ని కూడా సందర్శించారు. అక్కడి సందర్శకుల పుస్తకంలో ఏచూరి సంతకం చేశారు. వియత్నాం, భారత ప్రజల మధ్య సాంస్కృతిక, ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# రోజులు దగ్గరపడ్డాయి

న్యూఢిల్లీ, జూన్ 11 : కేంద్రంలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని దేశం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆదివారం ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ ఈ రోజు ఢిల్లీలో నియంతృత్వాన్ని రుద్దారు. రేపు ఇతర రాష్ట్రాలన్నిటిపైనా దీనిని రుద్దుతారు అని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ను తరిమికొట్టేందుకు రాంలీలా మైదాన్కు వచ్చాం అని చెప్పారు.'సుప్రీంకోర్టుపై నాకు నమ్మకం లేదు' అని ఈ దేశ ప్రధాని అంటున్నారు. అతనికి అహం ఎక్కువ. దేశంలో ప్రజాస్వామ్యం అంతరించిపోతోంది. దీన్ని నియంతృత్వం, హిట్లర్షాహి అంటారు అని వివరించారు. మోడీ 12 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, తొమ్మిదేళ్లు ప్రధానిగా ఉండి దేశాన్ని సర్వనాశనం చేశారని, ఢిల్లీ ముఖ్యమంత్రిగా తాను ఈ ఎనిమిదేళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చానని ఆప్ నేత చెప్పారు. మోడీ పాలనకు, తన పాలనకు మధ్య తేడాను గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ సీఎం భగవంత్ మాన్, సౌరభ్ భరద్వాజ్, అతిషి, సంజరు సింగ్ తదితర ఆప్ నేతలతో బాటు రాజ్యసభ సభ్యులు కపిల్ సిబాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గన్నారు. కపిల్ సిబాల్ మాట్లాడుతూ, నిరంకుశ మోడీని గద్దె దించేందుకు ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

**ఈ ఐదు అంశాలే కేజ్రీవాల్ టార్గెట్ - ద్రవ్యోల్బణంపై..**

కేజ్రీవాల్ తన ప్రసంగంలో ద్రవ్యోల్బణం గురించి ప్రస్తావించారు. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. పెట్రోలు, పాలు, కూరగాయలు ఖరీదైపోయాయి. ఎల్పీజీ సిలిండర్ ధర ఇప్పుడు రూ.1,000 దాటింది. దీన్ని ఎలా నియంత్రించాలో వారికి అర్థం కావడం లేదు. నాలుగో క్లాస్ పాస్ రాజుకి దేశాన్ని ఎలా నడిపించాలో కూడా తెలియదు. ఏదో ఒకరోజు రూ.2000 నోటు వస్తుందని అంటున్నారని, ఐదేండ్ల తర్వాత అది పోతుందని చెప్పారు.

రాజుకు మిత్రుడైన నాయకుడు రైతులపై బండి నడిపినా, పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యమంలో 700 మంది రైతులు చనిపోయారు. రాజు ఏమాత్రం పశ్చాత్తాపమూ లేకుండా తన అహంభావంలో జీవిస్తున్నారని విమర్శించారు.

రాజుకు మరొక స్నేహితుడు ఉన్నాడు, అతను దేశంలోని అంతర్జాతీయ మహిళా మల్లయోధులతో అనుచితంగా ప్రవర్తిస్తాడు, కానీ రాజు దాని గురించి ఏమీ మాట్లాడరు. రాజుకు అతనితో ఉన్న స్నేహం విడదీయలేనిదని చురకలు అంటించారు.మరో స్నేహితుడికి విమానాశ్రయం, భూమి, గనులు అన్నీ రాసి ఇచ్చారని విమర్శించారు.

## నేటి నుండి బడి గంట

(మొదటిపేజీ తరువాయి)

బూట్లు, సాక్షులు చేరవేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు 90 శాతం పైగా పాఠశాలలకు స్కూల్ బ్యాగ్ కిట్లను చేరవేర్చారు. మరికొన్ని పాఠశాలలకు చేరవేర్చాల్సి ఉంది. అది కూడా మరో వారం రోజుల్లో విద్యార్థులకు అందజేసే అవకాశాలున్నట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇటీవల బదిలీలతో, పదోన్నతులతో భర్తీ చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయ కొరత లేకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం ముందస్తుగానే చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధనాభ్యాసం చేస్తున్నప్పటికీ అధికంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించేందుకు శ్రద్ధ వహిస్తున్నారు. వేల రూపాయల్లో అధిక మొత్తం ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం కాకుండా మోయలేని భారాన్ని విద్యార్థులపై మోపుతున్నాయి. గ్రామీణ, మండల ప్రాంతాలలోని విద్యార్థులు సైతం పట్టణాలలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో నమోదు కావడం విశేషం. కొంతమంది ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులే ఈ విధానాన్ని అనుసరించడం చెప్పుకోదగ్గ విశేషం. ఇదిలా ఉండగా పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేసే కార్యక్రమాల్లో ప్రైవేటు విద్యాసంస్థలు ముందంజలో ఉన్నాయి. ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ పాఠశాల ఉపాధ్యాయులతో ఇంటింటి తిరిగి విద్యార్థులను నమోదు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు చేయూతనందిస్తున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు మాత్రం విద్యార్థుల ఆకట్టుకోవడంలో ముందంజలో ఉన్నాయి.ఇక నాడు నేడు కార్యక్రమం కింద పాఠశాలలు చేపట్టిన పలు కార్యక్రమాలు అసంతృప్తిగానే ఉన్నాయి. ముఖ్యంగా నిధుల కొరత కారణంగా నాడు నేడు కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇచ్చిన వైసిపి హామీని నిలబెట్టుకోలేకపోవడం ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల్లో తీవ్ర అసంతృప్తి నెలకుంది ఇటీవల క్యాబినెట్ సమావేశంలో సిపిఎస్ ను రద్దు చేయలేమని అయితే దాని బదులు కొత్త విధానాన్ని అమలు చేస్తామని తీర్మానించడం ఉపాధ్యాయులను అసంతృప్తికి గురిచేస్తోంది దీంతో పాఠశాలలు ప్రారంభించిన తర్వాత ఆందోళన బాట పట్టేందుకు ఉపాధ్యాయ సంఘాలు సమాయత్తమవుతున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి కొత్త సమస్యలతో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది.

## స్కూలు పునః ప్రారంభం

- జూన్ 12 నుంచి 17 వరకు వంటిపూటబడులే...!
- ప్రభుత్వం కీలక నిర్ణయం

నందికొట్కూరు టౌన్, జూన్ 11, (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వడగాల్పులు తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్న కారణాల వలన పాఠశాలలు పునః ప్రారంభం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి యధావిధిగా స్కూలు ప్రారంభం అవుతున్నప్పటికీ ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పాఠశాలలు జూన్ 12 నుంచి 17 వరకు ఉదయం 7:30 నుంచి 11:30 వరకు తరగతులు నిర్వహిస్తామని ప్రకటించింది. జూన్ 19 సోమవారం నుంచి యధావిధిగా విద్య ప్రణాళిక షెడ్యూలు పాఠశాలలో అమలు అవుతాయి.

## జగన్ హయాంలో.. ఏపీ అప్పులమయం

(మొదటిపేజీ తరువాయి)

నాలుగేళ్ల పాలనంతా అవినీతిమయంగానే సాగిందని ఆరోపించారు. ఆదివారం సాయంత్రం విశాఖ రైల్వే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బిజెపి బహిరంగ సభకు అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జగన్ పాలనలో విశాఖ సంఘ విద్రోహ శక్తులకు నిలయంగా మారిందని ఆరోపించారు. భూ, మైనింగ్ మాఫియాలు, ఫార్మా కంపెనీల్లో అక్రమాలు ఎపిలో, అందునా విశాఖలో చెలరేగుతున్నాయని విమర్శించారు. రైతు సంక్షేమం అని చెప్పుకునే జగన్ సర్కారు.. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉందన్నారు. తెలుగు ప్రజల కోసం రెండు వందే భారత్ రైళ్లు నడుపుతున్నామని తెలిపారు. విశాఖ రైల్వే స్టేషన్ను రూ.450 కోట్లతో భవ్య రైల్వే స్టేషన్గా తీర్చిదిద్దబోతున్నామన్నారు. విశాఖ, కాకినాడ, తిరుపతిని స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేస్తున్నామని, కాకినాడలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. కోవిడ్ వచ్చినప్పటి నుంచీ పేదలకు ఐదు కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు. దేశంలో 70 కోట్ల మందికి, ఎపిలో 40 లక్షల మందికి ఇళ్లు నిర్మించిన ఘనత మోడీ సర్కార్దేనని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో 230 కోట్ల వ్యాక్సిన్లు ఇచ్చామన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో 300కుపైగా సీట్లతో మళ్లీ మోడీ నాయకత్వంలో అధికారం బిజెపిదేనని జోస్యం చెప్పారు. ఎపిలో 25 సీట్లలో కనీసం 20 బిజెపికి ఇవ్వాలని కోరారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి డి.పురంధేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో స్కాములతో దేశం నిండిపోగా, మోడీ పాలన అంతా సంక్షేమ స్కీములమయంగా మారిందన్నారు. జగన్ ఎపిని అప్పులమయం చేయడంతో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఎవ్వరూ ముందుకు రావడం లేదని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ దేశంలో యుపి, బీహార్ వంటి బిజెపి పాలిత రాష్ట్రాల కంటే ఎపికి కేంద్రం అధిక లబ్ధి చేకూర్చుతోందన్నారు. అయినా, రాష్ట్రంలో అవినీతి, దోపిడీ పాలన సాగుతోందని ఆరోపించారు. ఈ సభలో బిజెపి జాతీయ నాయకులు సత్యకుమార్, మాజీ ఎపి సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, వై.సృజనాచౌదరి, సిఎం.రమేష్, జివిఎల్.నరసింహారావు, జిల్లా నేతలు రవీంద్ర తదితరులు పాల్గన్నారు.

## ఓ వైపు ఏర్పాట్లు.. మరోవైపు ఆంక్షలు..

అమరావతి, జూన్ 11 (మనం న్యూస్) : ఆంక్షలు అమలులో ఉన్నాయంటున్న పోలీసులు.. యాత్ర చేసి తీరుతామని జనసేన కార్యకర్తలు.. పవన్‌కళ్యాణ్ వారాహి టూర్ సాగుతుందా ? లేదా అనేది ఆసక్తిగా మారింది. పోలీసుల ఆంక్షలతో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర రూట్ మ్యాప్‌లో మార్పులు తప్పవా..? పోలీసుల యాక్షన్‌కు జనసేన నేతల రియాక్షన్ ఏంటి..? ఇప్పటికే వైసీపీ-జనసేన నేతల మధ్య సాగుతున్న మాటల యుద్ధం.. మధ్యలో పోలీసుల ఆంక్షలతో ఈ హీట్ పీక్స్కు చేరుకోనుందని అర్థమవుతోంది. ఎన్నికల ఏడాది కావడంతో జనసేన అధ్యక్షులు పవన్కళ్యాణ్.. స్పీడ్ పెంచారు. షూటింగ్లు పక్కన పెట్టి వరుస పర్యటనలు ప్లాన్ చేసుకుంటున్నారు. అందులో భాగంగా.. వారాహి యాత్ర షెడ్యూల్ ఖరారైంది. మంగళగిరిలోని పార్టీ ఆఫీసులో ప్రత్యేక పూజల తర్వాత.. ఈనెల 14న అన్నవరం దేవస్థానం నుంచి మొదలై.. భీమవరం వరకు తొలి విడత వారాహి యాత్ర సాగనుంది. ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్, ముమ్మిడివరం, రాజోలు, పి.గన్నవరం, నరసాపురం నియోజకవర్గాల్లో యాత్రకు జనసేన నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఈ నెల 21న అమలాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ప్లాన్ చేశారు. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో జనసేన నేతలు పోస్టర్లు కూడా ఆవిష్కరించారు.

అయితే అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇవాళ్టి నుంచి నెలాఖరు వరకు సెక్షన్ 30 యాక్ట్ అమలులోకి వచ్చింది. అమలాపురం, కొత్తేట డివిజన్లో ఆంక్షలు కొనసాగుతాయి. ముంద స్తు అనుమతులు లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగిం పులు చేయకూడదంటూ పోలీసులు ఆదేశించారు. పవన్ కళ్యాణ్‌ను చూసి ప్రభుత్వం భయపడుతోందనీ.. అందుకే వారాహి యాత్రను అడ్డుకోవడానికి ఈ ఆంక్షలు తీసుకొచ్చారంటూ ఆరోపిస్తున్నారు జనసేన కార్యకర్తలు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా కోనసీమలో వారాహి యాత్ర, అమలాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించి తీరుతామంటున్నారు. వారాహి యాత్రను ఆపడానికి ప్రయత్నిస్తే పెద్ద ఉద్యమం అవుతుందని హెచ్చరిస్తున్నారు జనసేన నేతలు. కోనసీమ జిల్లాలో సెక్షన్ 30 యాక్ట్ అమలుతో వారాహి యాత్రపై సస్పెన్స్ కొనసాగుతోంది. ముందుగా ఖరారు చేసినట్టుగానే యాత్ర సాగుతుందా? లేదంటే పోలీసుల ఆంక్షలతో రూట్ మ్యాప్ మారుతుందా అనేది చూడాలి మరి..

## రైతులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

బద్వేలు శివారు విద్యానగర్ విడిది కేంద్రం వరకూ కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో లోకేష్ మాట్లాడుతూ సీమ రైతులకు నీరిస్తే బంగారం పండిస్తారని అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో ఇరిగేష్న సబ్సిడీని ఎత్తేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.11,700 కోట్లు ఖర్చు చేశారని, వైసిపి ప్రభుత్వం పది శాతం కూడా వ్యయం చేయలేదని విమర్శించారు. పంట నష్టం వాటిల్లితే కనీసం పంట నష్టం అంచనా వేసే దిక్కు ఈ ప్రభుత్వానికి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని తీసుకొస్తామన్నారు. భవిష్యత్కు గ్యారెంటీ పేరుతో అన్నదాతకు రూ.20 వేల ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి, కృష్ణా, పెన్నా అనుసంధానం ద్వారానే సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.. లోయర్ సగిలేరు ప్రాజెక్టును ఆధునీకరిస్తామని బద్వేల్ ఉప ఎన్నికల సందర్భంగా జగన్ హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. బద్వేల్లో టిడిపి జెండా ఎగురవేస్తే పెండింగ్ ప్రాజెక్టులు, బ్రిడ్జి పనులు పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. వ్యవసాయ అనుబంధ రంగాలనూ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాన్నారు. సోమశిల ముంపు బాధితులకు న్యాయం చేస్తామని, మొదటి 18 నెలల్లో పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.




## ఈతరం పిల్లలకు గ్లోబల్ చదువులు

తాడేపల్లి, జూన్ 11 (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. స్కూళ్లు ప్రారంభమైన రోజు నుంచే రాష్ట్రంలో విద్యా కానుక అందించనున్నారు. వేసవి సెలవుల అనంతరం ఏపీ వ్యాప్తంగా పాఠశాలలు నేటి నుంచి (జూన్ 12) తిరిగి ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సోమవారం నుంచి అన్ని పాఠశాలల్లో విద్యా కానుకను అందిస్తామని ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. సుమారు 43 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం కింద యూనిఫాం, బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్ట్, బ్యాగ్, ఇంగ్లిష్, తెలుగు (బైలింగ్వల్) టెకట్స్ బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీ, నోటు పుస్తకాలు అందించనున్నారు. విద్యా కానుక కోసం ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.1,100 కోట్లు ఖర్చు చేస్తోంది. విద్యాకానుక పథకాన్ని సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరులో సీఎం వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు జగనన్న విద్యా కానుక కిట్లు చేరుకున్నాయి. ఇక విద్యా కానుక కిట్ల నాణ్యత విషయంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంది. క్వాలిటీని నాలుగు దశల్లో పరిశీలించామని, ఈ ఏడాది యూనిఫాం కుట్టుకూలిని రూ.10 పెంచి రూ.45 ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ టెన్త, ఇంటర్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' పేరిట సత్కరించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జూన్ 20న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను, హెచ్ఎంలనూ సత్కరించనున్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీరిదిద్దేందుకు సీఎం వైయస్.జగన్ మరిన్ని చర్యలు ప్రారంభించారు. ప్రపంచస్థాయిలో పోటీని తట్టుకునేలా, మారుతున్న టెక్నాలజీ రంగంలో విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిదిద్దేలా మరో అడుగుముందుకేశారు. భవిష్యత్తు టెక్నాలజీ రంగానికి అవసరమయ్యే నైపుణ్యాలతో ప్రభుత్వ విద్యార్థులను సుశిక్షితులుగా తీర్చిదిద్ది వారికి హైఎండ్ టెక్నాలజీ రంగంలోని ఉన్నత ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. దీనికోసం ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు, గ్లోబల్ టెక్ కంపెనీల ప్రతినిధులతో ఉన్నత స్థాయి వర్కింగ్ గ్రూపును ఏర్పాటుచేశారు. పాఠ్యప్రణాళిక, ఉండాల్సిన మానవవనరులు, సదుపాయాలపై వచ్చేనెల జులై 15 కల్లా వర్కింగ్ గ్రూపు నివేదిక ఇవ్వనుంది. ముఖ్యమంత్రి వైయస్.జగన్ పదవీబాధ్యతలు చేపట్టిన నాటినుంచి విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులను తీసుకు వచ్చారు. అమ్మ ఒడి, విద్యాకానుక, వసతి దీవెన, విద్యాదీవెన లాంటి పథకాలను అమలు చేయడమే కాకుండా పాఠ్యప్రణాళిక పరంగా, మౌలిసదుపాయాల పరంగా ఎన్నెన్నో మార్పులు తీసుకు వచ్చారు.

## గుడ్లు తేలేస్తే ఎలా ?

తాడేపల్లి, జూన్ 11 (మనం ప్రతినిధి) : గుడ్లు తేలేస్తే ఎలా అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఎవరూ పట్టించుకోవడం లేదని తనపై తమ కార్యకర్తలతోనే కోడిగుడ్లు వేయించుకొని గుడ్లు తేలేస్తే ఎలా? గుడ్లు వేయించుకున్నంత మాత్రాన గండరగండులు అవుతారా? అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్లో పేర్కొన్నారు.

## నైరుతి పలకరింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశించాయి. దీని ప్రభావంతో సోమవారం రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నైరుతి రుతుపవనాలు రాష్ట్రం అంతటా విస్తరించేందుకు మరో ఐదు రోజుల పాటు సమయం పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు నమోదయినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో, కాకినాడ జిల్లా కరప, విజయనగరం జిల్లా జామిలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే విశాఖపటుం జిల్లా పద్మనాభంలో 44.7 డిగ్రీలు, మన్యం జిల్లా భామిని, కోనసీమ అంబేద్కర్ జిల్లా శివలలో 44.1 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. 86 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 110 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు తెలిపారు. సోమవారం రాష్ట్రంలో 134 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 220 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం వుందనిప్రజలు అప్రమత్తంగా వుండాలని కోరారు. అలాగే రాష్ట్రంలో అక్కడక్కడ ఈదురగాలులతో కురిసే వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉనుందున పొలాల్లో పనిచేసే కూలీలు, పశువుల కాపర్లు అప్రమత్తంగా వుండాలని కోరారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశపరీక్షలు




రామసముద్రం, జూన్ 11, మనం న్యూస్: రామసముద్రం మండలం ఆదర్శ పాఠశాల యందు ఆదివారం ఆరవతరగతి ప్రవేశపరీక్ష 10, గంటలనుండి 12గంటలవరకు పరీక్ష నిర్వహించడం జరిగింది, మొత్తం విద్యార్థులు 169గాను 163విద్యార్తులు హాజరు అయ్యారు ఆరుగురు గైర్వాజరు అయినారు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించమని పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి తెలియజేశారు.

## స్కూటర్ ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు

మదనపల్లి క్రైమ్, జూన్ 11, మనం న్యూస్: స్కూటర్ ఢీకొని వృద్ధుడు తీవ్రంగా గాయపడిన సంఘటన పెద్దమండ్యం మండలంలో ఆదివారం జరిగింది. ఘటనకు సంబంధించి ఎస్సై రామాంజ నేయులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సిద్ధవరం పంచాయతీ, జల్లావాండ్లపల్లెకు చెందిన రంగప్ప (70) గ్రామానికి సమీపంలో నడుచుకుని వెళ్తుండగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని ద్విచక్రవాహనం ఢీకొట్టి వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగాగాయపడిన బాధితున్ని స్థానికులు 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని పెద్దమండ్యం పోలీసులకు తెలియజేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.


## మొగిలిశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం మహా చండీయాగం



బంగారుపాళ్యం, జూన్ 11, మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని, మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం మహా చండీయాగం నిర్వహించబడునని పాణ్యం శ్రీనివాస్ శర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మశ్రీ శ్రీ గౌరీ శంకర్ గురూజీ హైదరాబాద్ వారిచే సోమవారం ఉదయం 8:30 గంటలకు విద్య మహా విద్య నిర్వహించెదరు. ఈ యొక్క చండీయాగానికి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వారు, ఇతర ప్రదేశాల వారు పాల్గొనవచ్చునని పాణ్యం శ్రీనివాస్ శర్మ తెలియజేశారు.

## వైసీపీ నేత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

- రూ.5లక్షల చెక్కును అందించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి



పాకాల,జూన్ 11,మనం న్యూస్: పాకాల మండలం బయనపల్లికి చెందిన వైసీపీ నేత కత్తి ఉమాకాంత్ రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మరణించారు. ఆ మేరకు ఆయన కుటుంబీకులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అండగా నిలిచి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5లక్షలు మంజూరు చేయించి ఆర్థికంగా సాయం చేశారు. మరణించిన ఉమాకాంత్ రెడ్డి ఇంటికి ఆదివారం వెళ్లిన ఎమ్మెల్యే చెవిరెడ్డి చెక్కును మృతుని తల్లి దండ్రులు చెంగల్ రెడ్డి, జయంతిలకు అందజేశారు. కన్నబిడ్డ లేని లోటు తీర్చలేకున్నా ఆ ఇంటి పెద్ద కొడుకుగా ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

## జనసేన జండా ఆవిష్కరణ



రామసముద్రం,జూన్ 11, మనం న్యూస్: రామసముద్రం మండలం మినుకి పంచాయతీ గొల్లపల్లి లో జనసేన జండా ఆవిష్కరించారు. జనసేన యువత జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగరపు రాందాస్ చౌదరికి ఆ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసి తరువాత గొల్లపల్లి లో ఇంటి ఇంటికి తిరిగి జనసేన కరపత్రాలు ఇస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని వచ్చే ఎన్నికల్లో అధికారం లోకి వచ్చేది జనసేన ప్రభుత్వం అని అధికారం లోకి రాగానే మీ సమస్యలన్నింటికి పరిష్కరం దొరుకుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్,జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, రామసముద్రం మండలం అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చాకల విశ్వనాథ్, గడ్డం లక్ష్మీపతి, రెడ్డెమ్మ, గజ్జల రెడ్డెప్ప, నవాజ్, సురేష్,గంగరాజు, లక్ష్మి నారాయణ, శ్రవణ్, రోహిత్, గణేష్, ఆఫ్జాల్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్

రామకుప్పం, జూన్ 11, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పం బి.ఎం.ఆర్ కళ్యాణమండపంలో ఆదివారం మండల తెలుగు యువత అధ్యక్ష ఉపాధ్యక్షులు బి.విశ్వనాథ్ వెంకటాచలం అధ్యక్షతన మండల టి.డి.పి అధ్యక్షుడు అ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు మునస్వామీ ముని రత్నం సత్యేంద్ర గోపినాథ్ పి. వి సీతాపతి నరసింహులు, గంట్లగౌడు చలపతి చిన్నికృష్ణ ఆధ్వర్యంలో తెలుగు యువత చైతన్య సదస్సు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడతూ వై. సి. పి ప్రభుత్వం యువతను వాడుకొని ఎన్నికలలో గెలుపు కోసం తప్పుడు వాగ్దానాలు చేసి రాష్ట్రంలోని యువతను వంచిందని ద్వజామెత్తారన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు నిరుద్యోగ యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానని అదేవిధంగా ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన సీఎం జగన్ అధికారంలోకి రాగానే వాటిని విస్మనించారన్నారు టిడిపి పాలనలో యువతకు ఉపాధి కల్పన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వివిధ కార్పొరేషన్ల ద్వారా విరివిగా సబ్సిడీ రుణాలు అందిందని ఆయన గుర్తు చేశారు. టిడిపి ఎప్పుడు యువతకు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. మహానాడులో యువతకు 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు 3000 నిరుద్యోగ భృతి అందిస్తామని చంద్రబాబు ప్రకటించారని తల్లికి వందనం, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,ఆడబిడ్డ నిధి,ఇంటింటికీ మంచినీటి కొళాయిల ఏర్పాటు, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, రైతులకు ఏడాదికి రు. 20000 ఆర్థిక సాయం అందించే పథకాలను తొలి ప్రణాళికగా చంద్రబాబు ప్రకటించారన్నారు. టిడిపి ఎప్పుడు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమపైనే దృష్టి సారిస్తుందాన్నారు వై. సి. పి ప్రభుత్వం పాలకులు అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి



అవినీతి అక్రమాలు అరాచకాలు ధ్యేయంగా దురాగితపాలన సాగిస్తున్నారని తెలిపారు. యువకులు వైసీపీ దురాగతాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును కూడా వివరించాలన్నారు. కాబోయే సీఎం చంద్రబాబుకు కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్లు మెజారిటీతో ఘన అందించేందుకు యువత, సీనియర్ నేతలతో కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మండలనేతలు పత్రా మనోహర్ టి . వి.రవి మహ్మద్ రఫి, బాస్కర్ కామరాజునాయక్ నాగభూషణం, వెంకటరమణ, రఘు చంద్రశేఖర్, లాయర్ తనూజ్, విజయ్, రామకృష్ణప్ప,ఏ. జి. గంట్లరెడ్డి, శ్రీనివాసులు పద్మనాభారెడ్డి బి. ఎస్ సలాం,మంజునాథ్ బాలు సత్య విజయ్ వెంకట్రామారెడ్డి తదితర్లు పాల్గొన్నారు.

## గడపగడపకు మహా పాదయాత్రను విజయవంతం చేయండి

- ప్రతి ఇంటిలో మోహిత్ రెడ్డిని పరిచయం చేయాలి
- అభివృద్ధి, సంక్షేమ జాబితాతో ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లగలం
- ప్రజలందరూ బాగుండాలనే తన ఆదాయంలో 75 శాతం ఖర్చు చేస్తున్నా
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆత్మీయ సమావేశం

పాకాల, జూన్ 11, మనం న్యూస్ : చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ఆ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరించేందుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన మహా పాదయాత్ర పాకాల మండలంకు చేరుకుంది. పాకాల మండలంలో 36 రోజుల పాటు నిర్వహించే మహా పాదయాత్రను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని అక్కడి పార్టీ నేతలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచించారు. ఆదివారం పాకాల మండలం బైనపల్లి వద్దనున్న వైఎస్ఎంపీపీ చెన్నకేశవ రెడ్డి ఇంటి వద్ద ఆ పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాల మండలం బందార్లపల్లి నుంచి మహా పాదయాత్రను సోమవారం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో మోహిత్ రెడ్డిని పరిచయం చేయాలని, ప్రజలకు దగ్గరగా వున్నపుడే నాయకునిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. గత నాలుగేళ్ల కాలంలో ప్రతి పంచాయతీకి రూ.2 కోట్లు తక్కువ లేకుండా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తున్నందున ప్రజల మధ్యకు వెళ్లగల ధైర్యం మనకు మాత్రమే ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరించాలని, ఇంకా ఏదేనీ సమస్యలు చెబితే స్వీకరించాలని సూచించారు. ఇంతకాలం ఎవ్వరు ఎలా వున్నా సరే ఇప్పుడు మాత్రం ఖచ్చితంగా ప్రజల్లోకి వెళ్ళి వారితో మమేకం కావాలని అందుకు ప్రతి ఒక్క నాయకుడు సిద్ధం కావాలన్నారు. పంచాయతీ ప్రజలతో సత్సం బంధాలు ఎవ్వరు ఎంత బాగా పెంచుకుంటారో అతని నాయకత్వం బాగుందని గుర్తిస్తామన్నారు. పాదయాత్ర విజయవంతంగా నిర్వహిం చడాన్ని బట్టే ఎవ్వరి నాయకత్వం ఎంత బలంగా ఉందో రుజువవు తుందన్నారు. ప్రస్తుతం జరిగిన రక్తపరీక్షలు అన్నీ పూర్తి కాగానే ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు.

### చేసిన సాయాన్ని ప్రజలు మరవరు..

కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. ఆరోగ్య సమస్యలు వచ్చినా.. పండుగల వేళ కానుకలు అందించి ఆనందాన్ని పంచుకున్నా.. పెళ్లి ఇంటికి పెళ్లి కానుకలు పంపినా.. అన్నదాతలు పండించిన పంటలను ఉచితంగా అమ్ముకోవడం, ఆటో డ్రైవర్లకు, చిరు వ్యాపారులు, మటన్ వ్యాపారులకు గేటు చెల్లింపు లేకుండా చేయడం.. వంటి సహాయాన్ని ప్రజలు ఎప్పటికీ మరచిపోరన్న నమ్మకం తనకుందని ఎమ్మెల్యే చెవిరెడ్డి వెల్లడించారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తూ గ్రామ స్థాయిలో ప్రతి ఒక్క నాయకుడు కష్టపడి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట నడవాలని అభ్యర్థించారు. ప్రజలందరూ బాగుండాలని నా ఆదాయంలో 75శాతం ఖర్చు చేస్తున్నానని వివరించారు. పాదయాత్రలో ప్రతి గడప తొక్కాలి.. ప్రతి అక్క, ప్రతి అన్న, ప్రతి చెల్లెలుతో మాట్లాడి చేసిన అభివృద్ధిని, అందుతున్న సంక్షేమాన్ని వివరించాలన్నారు.

### ప్రతి సచివాలయంకు రూ.40 లక్షలు నిధులు...

గడపగడపకు మహా పాదయాత్రలో భాగంగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కో సచివాలయంకు రూ.20లక్షలు కేటాయిస్తే చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరిక మేరకు తుడా నుంచి అదనంగా రూ.20లక్షలు మొత్తంగా రూ.40లక్షలు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడించారు. ఆ మేరకు ప్రతిపాదన సిద్ధం చేసుకుని పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు అడ్డుకోవడం భావ్యం కాదు..



బంగారుపాలెం, జూన్ 11, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రభుత్వ పథకాలను గడప గడప కార్యక్రమంలో బంగారుపాలెం మండలం మొగిలి వారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఇస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అంతుందా లేదని అడిగి తెలుసుకునేది గడపగడపకు వెళ్లి మన పూతలపట్టు శాసన సభ్యులు ఎమ్మెస్ బాబు. పలువురు రాజకీయ నాయకులు అధికారులు ఎంపీడీవో సిబ్బంది. తాసిల్దార్ సిబ్బంది. పలు శాఖల సిబ్బంది మొగలి వారి పల్లి గ్రామానికి వెళితే అక్కడ కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అనుచరులపై నాయకులు పై అధికారులపై దళిత కుల అని చెందిన నాయకుల పై హీనా హేమగా మాట్లాడము ఎస్సీ కులము పేరుతో దూషించడము చేతికి చెప్పు ఎత్తుకొని చూపించడము నానా బూతులతో మాట్లాడడం భావము కాదని మాజీ సర్పంచి మండల బీసీ నాయకులు డాబా దొరస్వామి మాజీఎంపీటీసీ భర్త చిట్టిబాబు వైస్ సర్పంచి హేమంత్. నంద. మరి కొంతమంది వైఎస్ఆర్ పార్టీ నాయకులను అడ్డుకోవడం పవిత్రమైన ఆలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సైకో పోవాలి సైకిల్ రావాలి అని పాటల వేసుకోవడం తెలుగుదేశం పార్టీ నాయకులు డాన్సులు వేయడం లేనిపోని మాటలతో మాట్లాడము మంచిది కాదని వైఎస్ఆర్ పార్టీ నాయకులు తెలిపారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులం మతం తేడా లేకుండా అందరూ సమానంగా అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధముగా ముందుంటే తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం లేనిపోని సృష్టించిన మంచిది కాదని అన్నారు. ఒక మొగిలి వారి పల్లి గ్రామానికి ఎన్నో ఇండ్లు ఇచ్చామని అన్నారు. మొగలి వారి పల్లి గ్రామంలో అమ్మ ఒడి .రైతు భరోసా. ఇన్నేని నిరుపేదలకు ఇండ్లు కులమత తేడా లేకుండా ఇండ్లు మరెన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత వైయస్సార్ పార్టీ ప్రభుత్వందని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో ఎవరు లబ్ధి పొందలేదు జగనన్న ప్రభుత్వ మాత్రం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.ఎన్నో పథకాలు ఇస్తుంటే మొగలి వారి పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లేనిపోని సృష్టించి వైయస్సార్ పార్టీ మన పూతలపట్టు ఎమ్మెల్యే అధికారులు రాజకీయ నాయకులను గ్రామానికి రాకుండా అడ్డుకోవడం మంచిది కాదని మాజీ సర్పంచి మండల బీసీలు అధ్యక్షులు దొరసామి తెలిపారు. ఏ ప్రభుత్వం చేయని విధముగా వైయస్సార్ ప్రభుత్వం ప్రజల కోసం మరెన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత కూడా జగనన్న ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. దళితులను హీరా హీనంగా మాట్లాడడం మంచిది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద. గాంధీ. భాస్కర. కన్నయ్య. శివాజీ. దాము. మాజీ ఎంపీటీసీ భర్త చిట్టిబాబు. హేమంత్ పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు దళితులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

మదనపల్లి క్రైమ్, జూన్ 11, మనం న్యూస్: రామసముద్రం మండలంలో సంచలనం రేకెత్తించిన మహిళ హత్య కేసులో నిందితుడిని పోలీసులు ఆదివారం ఎట్టకేలకు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి మదనపల్లి డిఎస్పీ కేశప్ప, ఎస్సై చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అరికెలకు చెందిన అంజనీకుమార్ కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ములభాగల్ తాలూకా, చీకూరికి చెందిన లక్ష్మీదేవి, శంకర్ రెడ్డిల కుమార్తెను ప్రేమిస్తున్నాడు. ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆమెను లొంగదీసుకుని ఇన్నాళ్లు వాడుకున్నాడు. శంకర్ రెడ్డి పలుమార్లు ఫిర్యాదు చేసి అతనిపై నాలుగు సార్లు కేసులు పెట్టించాడు. దీంతో కసి పెంచుకున్న అంజనీకుమార్ ప్రియురాలు తండ్రిని ఎలాగైనా అంతమందించాలని నిర్ణయించుకు న్నాడు. రామసముద్రం మండలంలోని ఓ మామిడి తోట దగ్గర ఉన్న లక్ష్మీదేవి శంకర్ రెడ్డి లను చంపడానికి పథకం వేశాడు. మామిడి తోట దగ్గరకు రెండు రోజుల క్రితం వచ్చాడు. ఆ సమయంలో శంకర్ రెడ్డి లేకపోవడంతో అతని భార్య లక్ష్మీదేవి వంటరిగా కనిపించడం తో వెంట



తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి హత్య చేసి పరారయ్యాడు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులకు అంజనీ కుమార్ పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. పుంగనూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న అంజనీ కుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా హత్య వ్యవహారం వెలుగులోకి వచ్చిందన్నారు. దీంతో నిందితున్ని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

## ఫిర్యాదుతో వెంటనే రోడ్డు బాగు చేయిస్తున్న సర్పంచ్



బంగారుపాళ్యం, జూన్ 11, మనం న్యూస్: చిత్తూరు జిల్లా, బంగారుపాలెం మండలం, మొగిలివారిపల్లె పంచాయితీ నందు గురువారం నిర్వహించిన గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు, పాలమాకులపల్లి పంచాయతీకి చెందిన జగనన్న కాలనీ నందు ఇళ్లకు వెళ్లే దారులు సక్రమంగా లేవని ఫిర్యాదు చేయడంతో, సర్పంచ్ శ్రీనివాసులు రెండు రోజుల వ్యవధిలోని శనివారం జెసిపి పెట్టి, ట్రాక్టర్ల సాయంతో మట్టిని తరలించి రోడ్డు బాగు చేశారు. అక్కడి కాలనీ ప్రజలు సర్పంచ్ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న మొగిలివారిపల్లె సర్పంచ్ శ్రీనివాసులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అక్కడి స్థానికులు తెలియజేశారు. మొగిలి వారి పల్లె పంచాయతీలోని ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ శ్రీనివాసులు తెలియజేశారు.

## ముగింపు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం



చంద్రగిరి, జూన్ 11, మనం న్యూస్ : చంద్రగిరిలో స్థానిక గ్రంథాలయంలో వేసవిజ్ఞాన శిక్షణ శిబిరంలో పిల్లలు భవిష్యత్తులో ఉపయోగపడే అంశాలను తెలియజేశామని గ్రంథాలయ అధికారిణి రెడ్డమ్మ అన్నారు. ఆదివారం వేసవి విజ్ఞానం శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా బాలసుబ్రమణ్యం (రిటైర్డ్ గ్రంథాలయ అధికారి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ తో నడవాలని, పుస్తక పఠనం ఎవరైతే బాగా విద్యార్థులు చదువుతారో వాళ్ళ భవిష్యత్తులో మంచి మేధావులుగా తయారవుతారని, కలెక్టర్లు, రాజకీయ నాయకులు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు ఎదిగి, భారతదేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకున్న ఐటీడీపి నాయకులు



శ్రీకాళహస్తి, జూన్ 11, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలోగత ఏడాది సాంకేతిక సహకారం అందిస్తూ, విశేష సేవలందించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఐటిడిపి కార్యకర్తలను నారా చంద్రబాబు నాయుడు ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దిశానిర్దేశంలో సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఐటిడి కార్యకర్తలు సాగర్ కృష్ణ, చింత గింజల సునీల్, షేక్ ఖాదర్ లను మంగళగిరి లోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు ప్రశంసా పత్రాలు అందజేశారు.రాబోయే రోజులలో తెలుగు దేశం పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి తమ శక్తి మేర కృషి చేసి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుధీర్ రెడ్డి ని గెలిపించుకుంటామని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఐటిడిపి నాయకులు సాగర్, సునీల్, ఖాదర్ లు పేర్కొన్నారు.

# క్రికెట్ విజేత రాయలసీమ లయన్స్

- జర్నలిస్ట్ అవ్వాలని ఐపిఎస్ అయ్యాను
- జర్నలిస్టులు ఫిట్నెస్ పై దృష్టి సారించండి
- డిఐజి ఆవుల రమేష్ రెడ్డి





తిరుపతి, జూన్ 11, మనం న్యూస్ : రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షణలో జర్నలిజం నాలుగో స్తంభంగా నిలిచిందని, తాను పవిత్ర మైన జర్నలిస్టు కావాలనుకుని ఐపీఎస్ ను అయ్యానని డిఐజి ఆవుల రమేష్ రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టు కాలేకపోయానన్న లోటు తనలో మిగిలిపోయిందని, అందుకే వారితో తనకు విడదీయరాని అనుబంధం ఏర్పడిందని చెప్పారు. ఎస్వీ యూనివర్సిటీ, వెటర్నరీ కళాశాల క్రీడా మైదానాల్లో ఆదివారం జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి జోనల్స్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు.13 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడా జర్నలిస్టులు ఈ టోర్నమెంటులో పాల్గొన్నారు. టోర్నీ ఫైనల్స్ లో కృష్ణ గోదావరి ఫైటర్స్ తో రాయలసీమ లయన్స్ జట్టు తలపడి విజేతగా నిలిచింది.ఆదివారం తిరుపతి వేదికగా నిర్వహించిన జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి జోనల్స్ క్రికెట్ టోర్నీలో రాయలసీమ లయన్స్ జట్టు విజేతగా నిలిచింది. బహుమతుల ప్రధానోత్సవాలకు ముఖ్య అతిథులు గా డిఐజి ఆవుల రమేష్ రెడ్డి,తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,రమాదేవి ఆసుపత్రి అధినేత డాక్టర్ డిబి శశిధర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సెక్రటరీ బాలచంద్ర లు విచ్చేసి విజేతలకు బహుమతులను అందించారు.ఉదయం క్రికెట్ టోర్న మెంట్ను ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజారెడ్డి, డిఎం హెచ్ఓ డాక్టర్ శ్రీహరి, ఎస్వీయూ పిడి ప్రొఫెసర్ శివశంకర్ రెడ్డి లంచ నంగా ప్రారంభించారు ఈ సందర్భంగా అతిథులందరూ కొంతసేపు బ్యాటింగ్, బౌలింగ్ తో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఐజి ఆవుల రమేష్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం పని భక్తుడులో ఉండే జర్నలిస్టులు ఫిట్నెస్పై దృష్టి సారించాలన్నారు. ఉత్తమ జర్నలిస్టులుగా రాణించాలం టే మానసిక, శారీరక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంటుకు 13 జిల్లాల నుంచి జర్నలి స్టులంతా ఒకే వేద పైకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డిఎంహెచ్వో డాక్టర్ శ్రీహరి, డాక్టర్ శశిధర్ రెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టులు ఆరోగ్యం పై దృష్టి సారించా లన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదాన్ని ఎవరు విస్మరిం చవద్దని సూచించారు. జర్నలిస్టులంతా తరచూ ఇలా క్రీడల్లో కలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణంరాజు కార్యదర్శి ఎం శివశంకర్ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు పులిగోరు శ్రీనివాసులు నెల్లూరు శ్రీనివాసులు ట్రెజరర్ సుబ్ర హ్మణ్యం మేనేజర్ విజయ్ తో పాటు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, క్రీడ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. టోర్నీ విజేత రాయలసీమ లయన్స్ జెసాబ్ రాష్ట్ర స్థాయి జోనల్స్ క్రికెట్ టోర్నీ విజేతగా రాయలసీమ లయన్స్ జట్టు నిలిచింది. ముందుగా ఉదయం జరిగిన మ్యాచ్ లలో కోస్తా టైగర్స్ జట్టుపై రాయలసీమ లయన్స్ గెలిచి ఫైనల్స్ కి చేరుకుంది.అలాగే ఉత్తరాంధ్ర వారియర్స్ పై కృష్ణా గోదావరి (కే జి ఎఫ్) ఫైటర్స్ గెలిచి ఫైనల్కు చేరుకుంది. ఫైనల్స్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాయలసీమ లయన్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 153/5 పరుగులు సాధించింది. బ్యాటింగ్ లో చిన్న బాబు 47, కెప్టెన్ శ్రీనివాసులు 44,సుబ్బు 20 పరుగులతో రాణించారు. 154 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కే జి ఎఫ్ ఫైటర్స్ జట్టు 15 ఓవర్లలో 126 పరుగులు చేసి ఓటమిపాలైంది. దీంతో రాయలసీమ లయన్స్ జట్టు కేజీఎఫ్ జట్టుపై 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్లో 44, బౌలింగ్లో రెండు వికెట్లు తీసుకున్న కెప్టెన్ శ్రీనివా సులు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,బెస్ట్ బౌలింగ్ అవార్డులు దైవసం చేసుకు న్నారు. అదేవిధంగా బ్యాటింగ్లో విజృంభించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన చినబాబు మ్యాన్ ఆఫ్ ది సీరియస్ బెస్ట్ బ్యాట్స్మెన్ అవార్డులు దక్కించుకున్నారు. సమిష్టి కృషితో విజయం సాధించిన రాయలసీమ లయన్స్ జట్టును ముఖ్య అతిథులు అభినందించారు.

## వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం



కుప్పం, జూన్ 11, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ సంబంధించి మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా గ్రంథా లయ చైర్మన్ పెనుబాల మధుబాల కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ సమక్షంలో కుప్పం ప్రజా వేదిక అడ్మిన్ మును స్వామి కలిసి ప్రస్తుత గ్రంథాలయ దుస్థితి గురించి వివరిం చడం జరిగింది. నూతన గ్రంథాలయన్ని నిర్మించాలనీ కోరడం జరిగింది. తక్షణమే స్పందించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ గారు కుప్పం గ్రంథాలయాన్ని సందర్శించి, గ్రంథాలయ నిర్మా ణానికి కావాల్సిన స్థలాన్ని కేటాయించాలని కుప్పం తహశీల్దార్ తో ఫోన్లో మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో కుప్పం లైబ్రేరియన్ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో జాయింట్ కలెక్టర్ బాలాజీ



కాణిపాకం, జూన్ 11, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ గారు, స్వామివారి దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అంద జేసిన దేవస్థానం కార్యనిర్వహణధికారి వెంకటేష్ ఈ కార్యక్ర మంలో ఆలయ ఏఈవో రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, ఐరాల ఎమ్మార్వో, తదితరులు ఉన్నారు.

## జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు

తిరుపతి(టీటీడీ), జూన్ 11, మనం న్యూస్: తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం జూన్ 29న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా శైవాగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జూన్ 30న మొదటిరోజు ఉదయం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారు. జూలై 1న రెండో రోజు ఉదయం గ్రంథి పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలపూజ, హోమం చేపడతారు. జూలై 2న ఉదయం మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి,కామాక్షి అమ్మ వారు, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి, చండికేశ్వర స్వామి వార్లకు ఏకాంతంగా ఆస్థానం నిర్వహిస్తారు.

## ఆటలతో పిల్లలకు ఆనందం : జగన్నాథం

- టేక్వాండో విద్యార్థులకు సర్టిఫికెట్స్
- మున్సిపల్ పార్క్ లో టేక్వాండో క్లాసులు ప్రారంభం



తిరుపతి, జూన్ 11, మనం న్యూస్ : ఆటలతోనే పిల్లలకు ఆనంధం అందులోనూ ఆరోగ్యము గా ఉత్సాహంగా ఉల్లాసంగా గడుపుతారు అని మున్సిపల్ పార్క్ వాకర్ అసోసియేషన్ నాయకులు జగన్నాధం అన్నా రు. శ్రీదేవి కాంప్లెక్స్ నందు టేక్వాండో ఇన్స్టిట్యూట్ నందు జరిగిన టేక్వాండో ఫ్రీ సమ్మర్ క్యాంప్ లో పాల్గొనిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. (ఆదివారం) తిరుపతిలోని మున్సిపల్ పార్క్ (ప్రకాశం పార్క్) టేక్వాండో మరియు ఫెన్సింగ్ క్లాసులు ప్రారం భం అయిన సందర్భంగా జగన్నాధం మాట్లాడుతూ అప్పట్లో పెద్దలు వ్యవసాయం చేసుకుంటే పిల్లలు పొలం గట్ల పైన తిరుగుతూ రైతులకు సాయంగా ఆ పని ఈ పని చేస్తూ ఆరోగ్యంగా ఉండే వారిని ఇప్పుడు పిల్లలు చేతిలో సెల్లు ఉంటే చాలు ప్రపంచాన్ని చూసేస్తుంటారు కానీ ఆరోగ్యాన్ని పట్టించుకోరు ఇలాంటి ఆటల వల్ల ఆయన పిల్లలు ఆరోగ్యంగా వుంటా రు, ఉండాలని ఇలాంటి ఆటలను అందరూ ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా 43 డివిజన్ కార్పొరేటర్ ఆవుల రాధా , మున్సిపల్ పార్క్ కాంట్రాక్టర్ మురళి యాదవ్ , మరియు 42 డివిజన్ కార్పొరేటర్ సి.శైలజ, వైఎస్ఆర్పి అధికార ప్రతినిధి తిరుత్తని వేణు గోపాల్ , మరియు మున్సిపల్ పార్క్ వాకర్ అసోసియేషన్ ప్రతినిధి జగన్నాధం వీరి చేతుల మీదుగా 10వ 31వ శ్రీదేవి కాంప్లెక్స్ నందు టేక్వాండో ఇన్స్టిట్యూట్ నందు జరిగిన టేక్వాండో ఫ్రీ సమ్మర్ క్యాంప్లో పాల్గొనిన విద్యార్థులకు (డిఎస్ఎపి) డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సర్టిఫికెట్లు.టేక్వాండో కోచెస్ పి.గీత (1వ డాన్ బ్లాక్ బెల్ట్ ) డి.ప్రదీప్ (1వ డాన్ బ్లాక్ బెల్ట్ ) అడ్వైజర్ గ్రాండ్ మాస్టర్ డాక్టర్ గోపి (5వ డాన్ బ్లాక్ బెల్ట్ ) అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## జగనన్న విద్య కానుక పంపిణీ పండుగ వాతావరణంలో జరగాలి



తిరుపతిటౌన్, జూన్ 11, మనం న్యూస్: జిల్లాలో పాఠశాలల పున:ప్రారంభం ఈ నెల 12 న సోమవారం జగనన్న విద్య కానుక పంపిణీ పండుగ వాతావరణంలో జరగాలని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణా రెడ్డి విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గౌ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పల్నాడు జిల్లాలో విద్యకానుక పంపిణీ చేపట్ట నున్నారని, జిల్లాలో మండల విద్యాశాఖాధికారులు వారి పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యకానుక కిట్ల పంపిణీకి ప్రజా ప్రతినిధులు, పాఠశాలలో చదువుతు న్న పిల్లల తల్లి దండ్రులు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ఇప్పటికే క్వాలిటీ చెక్ జరిగిందని, నాణ్యతలేని, డ్యామేజ్డ్, మిస్ మ్యాచ్ మరియు డిఫెక్టివ్ వస్తువులను పంపిణీ చేయరాదని అన్నారు. పంపిణీ సమయం లో లోపాలు వుంటే వాటి స్థానంలో కొత్తవి పంపిణీ చేసే లా చూడాలని అన్నారు. జిల్లాకు అందిన విద్యాకానుక వస్తువులు ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు 1,66, 659 మందికి 3 జతల యూనిఫామ్, 1 నుండి 5 వ తరగతి ఆడపిల్లలకు , 1 నుండి 10 తర గతి మగపిల్లలకు కలిపి 121648 మందికి బెల్టు లు, 1 వ తరగతి విద్యా ర్థులకు పిక్టోరియల్ డిక్షనరి లు 13957, 6 వ తరగతి విద్యార్థులకు ఆక్సఫర్డ్ డిక్షనరి లు 19380, 6 నుండి 10 తరగతి వారికి నోట్ బుక్ లు 945828 , ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు 1,66, 659 మందికి షులు, సాక్సులు , 1 నుండి 5 వ తరగతి విద్యార్థులకు 297605 వర్క్ బుక్లు, , 1 నుండి 10 వ తరగతి విద్యార్థులకు 1192038 టెకట్స్ బుక్లు, 1,66, 659 మందికి స్కూల్ బ్యాగుల పంపిణీ జరిగేలా చూడాలని సూచించారు.

## చక్రదరుడికి జ్యోతిష్య చక్రవర్తి పురస్కారం




- ముంబైలో గౌరవ డాక్టరేట్ అందుకున్న నంది అవార్డు గ్రహీత



తిరుపతి, జూన్ 11, మనం న్యూస్: నంది అవార్డు గ్రహీత, ప్రముఖ జ్యోతిష్య పండితులు,సరస్వతి పుత్రుడు చక్రధర్ సిద్ధాంతి ముంబైలో జ్యోతిష్య చక్రవర్తి అవార్డు, అలాగే గౌరవ డాక్టరేట్ అందు కున్నారు. ఆదివారం ముంబై నగరంలోని కంట్రీ క్లబ్లో ఈ అరుదైన అవా ర్డులను అందుకున్నారు. ఐఎఫ్ ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్( ఐఎన్సి), అమెరికన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో అంతర్జాతీయ జ్యోతిష్య సంస్థాన్ వారు జ్యోతిష్య చక్రవర్తి అవార్డు, అలాగే గౌరవ అమెరికన్ హోనరరీ డాక్టరేట్లను ప్రధానం చేసి గౌరవించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చక్రధర్ సిద్ధాంతి మాట్లా డుతూ శ్రీవారు,రాధా గోవిందుని సంకల్పంతోనే తనకు అవా ర్డులు లభించినట్లు చెప్పారు.జ్యోతిష్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులతో తనకు మరింత బాధ్యత పెరి గిందన్నారు. తెలుగు జాతి ఖ్యాతిని ఇనుమడింపజేయడంలో తన వంతు పాత్రపోషించినట్లు సిద్ధాంతి చక్రధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో థాయ్లాండ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఇతికాన్, అమెరికా ,ఢిల్లీ జ్యోతిష్య పండితులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక పంపిణీ

- మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు



బంగారుపాళ్యం, జూన్ 11, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఉదయం 10 గంటలకు పూతలపట్టు శాసన సభ్యులు ఎమ్మెస్ బాబు చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించనున్నారు. ఈ కార్యక్ర మానికి మండలంలోనిఅధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది పాల్గొననున్నారు.

## జగనన్న కాలనీలో గత 3 నెలలుగా తాగు నీళ్ల కరువు



తొట్టంబేడు, జూన్ 11, మనం న్యూస్ : మండలంలోని పొయ్య పంచాయితీ లో జగనన్న కాలనీలో గత మూడు నెలలుగా త్రాగునీరు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.అధికారులు నిమ్మకి నీరు ఎత్తినట్లు ఎవరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జగనన్న కాలనీకి త్రాగునీరు సౌకర్యాలను కల్పించాలని జగనన్న కాలనీవాసులు కోరుకుంటున్నారు.ఈ పంచాయితీలో సుమారు జగనన్న గృహ నిర్మాణాలు 42 మంజూరయ్యాయి. అందులో 37 గృహాల నిర్మాణం పూర్తయినది. కొందరు గృహప్రవేశాలు చేసి నివా సాలు ఉంటున్నారు. జగనన్న కాలనీ ఆనుకొని పెద్ద క్రషర్ ఉండ డంతో అందులోనుంచి వచ్చే ధూళి,దుమ్ము కు తట్టుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ మేము ఈ కాలనీలో ఉండలేం అంటూ అధికారులను వేడుకుంటున్నారు. అధికా రులు స్పందించి త్రాగినీటి సౌకర్యం కల్పించి,ఈ క్రషర్ నడుపుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## వసిద్ధి వినాయక స్వామి ఆలయంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



కాణిపాకం, జూన్ 11, మనం న్యూస్ : శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ నేటి నుండి గవర్నమెంట్ ప్రైవేట్ పాఠశాలలు పునరుద్ధీకరణ ఆదివారం సెలవు దినం రావడంతో మన రాష్ట్రం ఉండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో స్వామివారి దర్శనార్థం విచ్చేశారు వీరికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ అధికా రులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు చంటి బిడ్డ తల్లులకు వయో వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాటు చేశారు

## ట్రేడ్ ఎక్స్ పోలో రూపాయికే రక్త పరీక్షలు

తిరుపతి, జూన్ 11, మనం న్యూస్ : శిల్పారామంలో రోజుల పాటు జరిగినట్రేడ్ ఎక్స్పో లోరూపాయికే రక్త పరీక్షలు పరీక్షలు తదితర వైద్య సేవలు నిర్వహించామని వై.ప్రవీన్ తెలిపారు. జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ తిరుపతి చాప్టర్ మరియు జై కం సంయుక్తంగా నిర్వహిస్తున్న మల్టీ ట్రేడ్ ఎక్స్ పో 2023 తిరుపతి శిల్పారామం నందు 10 6 2023 మరియు 11 6 2023 రెండు రోజులు నిర్వహించడం జరిగింది ఈ ఎక్స్పో నందు దాదాపు 100 స్టాల్స్ వివిధ వ్యాపార సంస్థలకి సంబంధించి వారి ప్రోడక్ట్ ని ప్రమోట్ చేయడం జరిగింది. ఇందులో లక్కీ డిప్పు మరియు ఒక రూపాయికే రక్త పరీక్షలు పరీక్షలు నిర్వహించడం తదితర సేవలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నిర్మాత డాక్టర్ఎలమంచిలి ప్రవీణ్ ,తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం వేణుగోపాల్ రెడ్డి ,ఇన్చార్జి ఫిలిం సొసైటీ అధ్యక్షు లు వైయస్ బాబు, జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు జెసి గుణశేఖర్, కార్యదర్శి శేష సాయి, జై కాం, చైర్మన్ నామా రాజేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జెసి శంకర్ ,చైర్మన్ చైతన్య తేజ్ పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత : ఇద్దరు అరెస్ట్



కుప్పం, జూన్ 11, మనం న్యూస్: కుప్పం నుండి నూలుకుంటా కు పోవు బస్ రోడ్డు నందు గల మార్వాడ క్రాస్ వద్ద వాహనాలు తనికి చేయుచుండగా టాటా ఇండికా రెడ్ కలర్ కెఏ 04 ఎంసి 5895 ను ఆపి తనికి చేసి అందుల. 816 టెట్రా ప్యాకెట్స్, ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ(180 ఎంఎల్), ఐఐ 288 టెట్రా ప్యాకెట్ ఒరిజినల్ ఛాయిస్ డీలెక్స్ విస్కీ (90 ఎంఎల్). మొత్తం 1104 కర్ణాటక మద్యం ప్యాకెట్స్ స్వాదినం చేసుకొని ఏ 1. వెంకటేష్ వయస్సు 21 సన్ ఆఫ్ తులసి, ఏ2 నసీబ్ వయస్సు 33 నూలుకుంట కుప్పం మండలం కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడమైనది. ఇందులో ఎస్ ఈ బి ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కిషోర్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ రామమూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్

- గ్యారెంటీ పెన్షన్ విడుదల చేసింది

తిరుపతి, జూన్ 11, మనం న్యూస్ : భారతదేశంలో సుప్రసిద్ధ జీవిత భీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏలైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ లైఫ్) ప్రతిష్టాత్మకమైన యాన్యుటీ (గ్యారెంటీడ్ ఇన్కమ్ ఫర్ లైఫ్) ప్లాన్ కోసం అత్యంత శక్తివంతమైన వెర్షన్ టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్ గ్యారెంటీ పెన్షన్ను విడుదల చేసింది.ఈ నూతన వెర్షన్లో అత్యంత కీలకమైన అంశాలను మెరుగు పరిచారు. వీటిలో అత్యధిక యాన్యుటీ రేట్లు, మరణ ప్రయోజనాలు వంటివి ఉండటం చేత వినియోగదారులు తమ గోల్డెన్ ఇయర్స్లో ఆర్థికంగా స్వేచ్ఛను, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందగలరని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సమిత్ ఉపా ధ్యాయ్ ఆదివారం స్తానిక తిరుమల బై పాస్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ అయన విలేకరులతో మాట్లాడుతూ జీవితకాలం పెరగడం, పొదుపు స్థాయిలు తగ్గడం వల్ల దేశంలో రిటైర్మెంట్ ఆదాయం ఆందో ళనగా మారింది. భారతదేశంలో రిటైర్మెంట్ పొదుపు 2050 నాటికి 85 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా అని తెలిపారు. వినియోగదారులు ఖచ్చితంగా తమ రిటైర్మెంట్ తరువాత ఆర్థిక స్వేచ్ఛకు భరోసా కలిగి ఉండాలి.టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్ గ్యారెంటీ పెన్షన్ ప్లాన్, గ్యారెంటీడ్ ఇన్కమ్ అవకాశాలను అందించడంతో పాటుగా వినియోగదారులు తమ రిటైర్మెంట్ జీవితం కోసం తగినంతగా పొదుపు చేసుకునే అవకాశం అందిస్తుందన్నారు అని అన్నారు.

## సోచ్ స్టోర్ల వద్ద ఆన్‌లైన్‌లో ఆఫర్లు

తిరుపతి, జూన్ 11, మనం న్యూస్ : దేశంలో అతిపెద్ద అకేషన్, ఈవెనింగ్ వేర్ బ్రాండ్ సోచ్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెడ్ డాట్ సేల్ ప్రారంభించిందని, జూన్ 8 నుంచి సోచ్ స్టోర్ల వద్ద ఆన్లైన్లో ఈ అమ్మకాలు ప్రారంభం అయ్యాయని సంస్థ ప్రతినిధి శుక్రవారం స్తానిక తీర్థకట్ట వీధిలో ఉన్న తన షో రూమ్ లో విలేఖరులతో మాట్లాడుతూ ఈ సేల్లో భాగంగా ఆకర్షణీయ మైన రీతిలో 50శాతం వరకూ రాయితీతో చీరలు, సల్వార్ సూట్లు ,కుర్తీలు,టునిక్స్, డ్రెస్ మెటీరియ్స్ పొందవచ్చన్నారు. వేసవి 6 సీజన్లో సోచ్ తేలికపాటి, శ్వాసించగిన వస్త్రాలు సోచ్ రెడ్ డాట్ సేల్ ప్రత్యేకమైన రాయితీలను అందిస్తుంది. కాటన్ నుంచి కాటన్ సిల్క్,సీల్ బ్లెండ్, జార్జెట్స్ విస్తత శ్రేణి ఉత్పత్తులపై ప్రత్యేక రాయి తీలను అందించడంతో పాటు అద్భుతమైన డీల్సను అందిస్తుం దన్నారు. సోచ్ రెడ్ డాట్ సేల్లో వస్త్రాలు రూ. 798 నుంచి లభ్యమ వుతాయని,వాటినిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైలు ప్రమాద బాధితులకు ఐసీఐసీఐ సడలింపు

- క్లెయిమ్‌ను సైతం వేగవంతం చేస్తాం

తిరుపతి, జూన్ 11, మనం న్యూస్ : ఒడిశా రైలు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ సెటిల్మెంట్ ప్రక్రియను సడలించిందని, ఈ పెను విషాదం వల్ల ప్రాథమిక ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం అందించడానికి కంపెనీ తమ క్లెయిమ్ పరిష్కారాన్ని సైతం వేగవంతం చేస్తామని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్,ఆపరేషన్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమిష్ బ్యాంకర్ తెలిపారు. తిరుపతి లో గురువారం స్థానిక తిరుమల బై పాస్ రోడ్డు లో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద కవర్ చేయబడిన వారితో సహా అందరికీ మరణం, ఆరోగ్య క్లెయిమ్ ప్రాసెసింగ్ కేవలం మూడు ప్రాథమిక పత్రాలు ఆధారంగా చేయబడుతుంది. క్లెయిమ్లను సెటిల్ చేయడానికి అవసరమైన పత్రాలు: బ్యాంక్ ఖాతా వివరాలు, మునిసిపల్ అధికారుల నుండి మరణ ధవీకరణ పత్రం,మరణ ధృవీకరణ పత్రం అందుబాటులో లేకుంటే ఆసుపత్రులు, ప్రభుత్వ అధికారులు పోలీసులు జారీ చేసిన మరణించిన ప్రయాణీకుల జాబితా, నామినీ యొక్క చెల్లుబాటు అయ్యే చిరునామా రుజువు కాపీ, క్లెయిమ్ సంబంధిత విచారణలకు సహాయం చేయడానికి, కంపెనీ ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ను (1-860-266-7766) ఏర్పాటు సి. నామినీలు కూడా మాకు కాల్ చేయవచ్చు. హెల్ప్ చేసిందన్నారు. నావి లైన్ వారి సందేహాలన్నింటికి స్పష్టత ఇవ్వడానికి సిద్ధం గా వుంది అని తెలిపారు.

## పీఈ ఎస్ నందు బధిర క్రికెట్ పోటీ విజేత




కుప్పం, జూన్ 11, మనం న్యూస్: పి ఈ ఎస్ వైద్య కళాశాల ప్రాంగణంలో శనివారము మరియు ఆదివారం నిర్వహించబడిన క్రికెట్ క్రీడా పోటీలలో జిల్లా జట్టు విజేతగా నిలిచింది కర్నూలు జిల్లా రెండవ స్థానంలో సరిపెట్టుకున్నారు. ఈ క్రీడా పోటీలు ముగింపు సభలో పిఈఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు కూడా తమ ప్రతిభను క్రీడల యందు చాటడం పిఈఎస్ ప్రాంగణంలో ఈ పోటీలు జరగడం తనకు చాలా ఆనందదాయకం అని కొనియాడారు. దివ్యాంగులందరికీ అభినందనలు తెలియ పరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదాతలు కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం రెస్కో చైర్మన్ సెంథిల్ అనుచరులు అక్షయ ఇంటర్నేషనల్ స్కూలు సిబ్బంది మరియు ఈ కార్యక్రమ నిర్వాహకులు విక్టరీ బధిర పాఠశాల కరస్పాండెంట్ గోవింద్ రాజు డైరెక్టర్ స్పందన మోహన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా 6వ తరగతి ప్రవేశ పరీక్షలు




ములకలచెరువు, జూన్ 11, మనం న్యూస్ :ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించమని,ఈ ప్రవేశ పరీక్షకు77 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో ఆరు 68 మంది విద్యార్థులు హాజరయ్యారని 9 మంది విద్యార్థులు గైహాజరయ్యారని, అనంతరం పరీక్ష పత్రాలు రాయచోటి జిల్లా విద్యాశాఖ కార్యాల యానికి తరలించినట్టు ప్రిన్సిపల్ కవిత తెలిపారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీ ద్వారానే పోటీ చేస్తా

- 30 ఏళ్లగా జరగని అభివద్ధి చేసి చూపిస్తా
- ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం కష్టపడతా
- ఆదోని అభివద్ధి వైపు నడిపించేందుకు పోరాటనాకైనా సిద్ధం
- ప్రజలు ఆదరిస్తే అభివద్ధి చేసి చూపిస్తా
- ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీకాంత్ రెడ్డి

ఆదోని, జూన్ 11, మనం న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీ ద్వారానే ఆదోని శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రజలు ఆదరిస్తే గత 30 ఏళ్లుగా జరిగిన అభివద్ధి చేసి చూపిస్తానంటూ ప్రముఖ పారిశ్రామికవేత్త బసాపురం శ్రీకాంత్ రెడ్డి స్నేహితులతో, బంధువులతో, ప్రముఖ రాజకీయ నాయకులతో చర్చిస్తున్నట్లు సమాచారం. గత కొన్ని ఏల్లుగా పాలకులు ఎన్నికల ముందు బూటకపు మాటలు చెప్పి ఓట్లు దండుకొని గద్దెకెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి వారి స్వలాభాల కోసం హంగు ఆర్భాటాలు చేయడం జర మామూలు అయిపోయింది. పట్టణంలో రహదారులు వాహనాల రద్దీతో ప్రయాణికుల రాకపోకలకు అంత రాయం కల్పిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్న బైపాస్ నిర్మాణం, రహదారుల వైండింగ్ నిర్వహించడంలో పాలకులు అలసత్వం వహిస్తున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడమే కాకుండా పలు అభివద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తానని బసాపురం శ్రీకాంత్ రెడ్డి చెప్పుకొస్తున్నారు. రెండవ ముంబై గా పేరుగాంచిన ఆదోని పట్టణంలో సంపూర్ణమైన తాగునీరు అందివ్వలేక, ఆదోని సమీపంలో ఎల్ఎల్సి కెనాల్ వెళుతున్న పాలకులు అధికారులు వినియోగించుకోవడం లేదంటే ఎంత దౌర్భాగ్యమో పట్టణ ప్రజలు గమనించాల్సిన సమయం ఆసన్నమైంది. భూ కబ్జాలకు, బైపాస్ రోడ్డు నిర్మాణం, పట్టణంలో ప్రధాన రహదారుల వైండింగ్ పనులు పూర్తి చేయాలంటే కొత్త అభ్యర్థిని గెలిపించుకోవాలని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం అందరికి తెలిసిందే. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అంటూ శ్రీకాంత్ రెడ్డి భగవంతునిపై భారమేస్తూ ఆదోని అభివద్ధి పట్ల దఢ సంకల్పంతో ముందుకు కొనసాగుతూ ఏ పదవి లేకుండా ఓ ప్రజా సంఘం నాయకుడుగా ప్రజలకు సేవ చేస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారు. బసాపురం శ్రీకాంత్ రెడ్డి నేడు ప్రజానీకం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జన్మదిన వేడుకల్లో వందలాదిమంది సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తూ, అనాధలకు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేస్తూ పలు సేవా కార్య క్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. నేను ఆదోని గడ్డమీద పుట్టాను అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని నా ఊపిరి ఉన్నంతవరకు ఆదోని అభివద్ధి వైపు నడిపించేందుకు పోరాటాలు చేస్తానని శ్రీకాంత్ రెడ్డి ముక్తకంఠంతో చెప్పుకొస్తున్నారు. స్నేహితులు అభిమానులు రైతులు కార్మికులు కర్షకులు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు తమను ఆదరించాలని మరొక్కసారి సవివనయంగ కోరారు.



## హైకోర్టు న్యాయమూర్తి పూజలు



మహానంది, జూన్ 11, మనం న్యూస్ : మహానంది పుణ్య క్షేత్రంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి ప్రభాకర శర్మ పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామివార్ల దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ముఖమండపంలో సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ లు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాశమేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం కల్యాణ మండపంలో న్యాయమూర్తి కి శాలువాకప్పి స్వామివార్ల తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## చిన్నారుల మెత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గౌరు



నందికొట్కూర్, జూన్ 11, (మనం న్యూస్):హాఫీఖ మెత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు ముళ్ల అబ్దుల్ రహిమాన్ ముద్దుల మనవడు మనవరాలు మొల్ల ఉస్మాన్ భాష కూతురు. కుమారుడు మేల్లఉమర్ ఫరూక్. మేల్ల అప్రాల హాఫీఖ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి. గిరీశ్వర్ రెడ్డి. శేఖర్ గౌడ్. శేఖర్ యాదవ్. మహమ్మద్ భాష. మహబూబ్ బాషా. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నిందితులను రిమాండ్‌కు తరలింపు

మంత్రాలయం, జూన్ 11, మనం న్యూస్: మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా జరిగిన గొడవలో25 మంది వాల్మీకులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. ఇందులో ఆదివారం ఎస్ఐ కిరణ్ బాబు నిందితులైన అయ్యన్న, గాలేప్ప, బోయ నాగరాజు, వీరేష్, బాలచంద్రుడు, మరో ఇద్దరిని ఎమ్మిగనూరు కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా వారిని జడ్జి 13 రోజులు పాటు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

## రాఘవుడి సేవాలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ప్రభాకర్ శాస్త్రి



మంత్రాలయం, జూన్ 11, మనం న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ప్రభాకర్ శాస్త్రి కుటుంబ సభ్యులతో ఆదివారం వచ్చారు. వీరికి మఠం మేనేజర్ వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని, మొక్కులు తీర్చుకు న్నారు. వీరికి మఠం అధికారులు శేష వస్త్రము, రాఘవేంద్ర స్వామి ప్రసాదం అందించారు. వీరి వెంట బిందు మాధవ్, ఏపీ టూరిస్ట్ ఎస్సై, ఏఎస్ఐ ఆనంద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 40 లక్షలతో డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి బుగ్గన



బేతంచర్ల, మనం న్యూస్ : పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలో డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి భూమి పూజ చేశారు మంత్రి బుగ్గన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో అభివద్ధి పనులు నాంది పలుకుతున్నారని అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థు లకు ఇప్పుడున్న టెక్నాలజీ ఆధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులో ఉండేలా డిజిటల్ లైబ్రరీని 40 లక్షలతో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ శాఖకు సంబంధిం చిన జిల్లా అధికారులు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు లైబ్రరీ మధు వైసీపీ నాయకులు మూర్తుజావలి వైస్ ఖాజా హుస్సేన్ పిట్టల జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సూగురులో ఏరువాక పౌర్ణమి వేడుకలు



మంత్రాలయం, జూన్ 11, (మనం న్యూస్):మండల పరిధిలోని సూగురు గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఆదివారం రైతులు, గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా, దేవతా మూర్తులకు ఆలయాల పూజారులు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. గ్రామస్తులు ఉదయం నుంచి పిండి వంటలు చేసి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం గ్రామ చావిడిలో నిర్వహించిన వషభాల పరుగు పందెం నిర్వహించారు. ఏరువాక సంబరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాసులు నేతత్వంలో ఎస్ఐ వేణుగోపాల్ రాజ్, స్పెషల్ పార్టీ ఎస్ఐ పవన్ కుమార్, పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## తుడిచెర్లలో రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే పాదయాత్ర

- పాలకులు అధికారులు విఫలం చెందారు - సీపీఐ, బిఎస్పీ



జూపాడుబంగ్లా, జూన్ 11, (మనం న్యూస్) : మండల పరిధిలోని తుడిచర్ల గ్రామం నుండి పారుమంచాల వరకు అనేక సంవత్సరాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల పాదయాత్రకులు, రైతులు వాహనదారులు అనేక ప్రమాదాలకు గురి అవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం ఏసీ కార్లలో వస్తూ పోతున్నారు. తప్ప రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని రోడ్డు తక్షణమే నిర్మాణం చేపట్టాలని స్పందించకపోతే పాదయాత్ర చేసి కలెక్టరేట్ ఎదుట ధర్నాకు పిలిపిస్తామని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి స్వాములు రైతు సంఘం నాయకులు అహ్మదులు హెచ్చరించారు. ఆదివారం తుడిచెర్ల గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు గడపగడపకి మనప్రభుత్వ కార్యక్రమం



రామకుప్పం, జూన్ 11, మనం న్యూస్ : రామకుప్పం మండలం బంధార్లపల్లి గ్రామపంచాయితీలోని బిరుగుండ్లపల్లి నక్కబాలేపల్లి తాండాగ్రామాల్లో సోమవారం ఉదయం 7 గంటలనుండి ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడపగడపకి మన కార్యక్రమం జరుగుతుందని ఆదివారం మండల వై. సి. పి అధ్యక్షుడు బాబూరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ సమస్యలు ఉన్నవారు అర్జీ రూపంలో ఇచ్చిన పిర్యాదులకు అధికార్ల సమక్షంలో అక్కడిక్కడే పరిష్కరిస్తారన్నారు ఈ కార్యక్రమానికి వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, ఏ. ఎం. సి. రెస్కో సింగల్ విండో ఛైర్మెన్లు డైరెక్టర్లు చేర్మెన్, ఎంపీపీ. జడ్. పి. టి. సి కో ఆప్షన్ సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు వార్డు మెంబర్లు వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు పంచాయతీల వారీగా ఉన్న వార్డు మెంబర్లు వైయస్సార్సీపి కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాలుని కుటుంబానికి పరామర్శ



మహానంది, జూన్ 11, మనం న్యూస్ : మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన కుంచపు జగదీష్ మతదేహాన్ని శ్రీశైల నియోజకవర్గపు సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ఆర్ల వెంకటస్వామి, స్థానిక వైసిపి నాయకులు కందుల రఘురామిరెడ్డి, వడ్డే శ్రీను, వెంకట సుబారెడ్డిలతో కలసి మతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తల్లిదండ్రులు శివయ్య, లక్ష్మిలను పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులు, గ్రామస్తుల అశ్రునయనాల మధ్య అంతక్రియలు జరిగాయి.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి



నందికొట్కూరు టౌన్, జూన్ 11, (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు స్థానిక నందికొట్కూరు పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎం.మురళీధర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మే,08 నుండి జూన్11 వరకు వేసవి విజ్ఞాన శిబిరమును నిర్వహించబడినది. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనము పోటీలను నిర్వహించడం జరిగినది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్షపోగు ప్రశాంతి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొల్లెద్దుల రామక్రిష్ణ, రాజన్న, రాముడు, జి.వెంకటేశ్వర్లు తదీతరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం

ఓర్వకల్లు, జూన్ 11, (మనం న్యూస్) : మండల పరిధిలోని నన్నూరు శాఖ గ్రంథాలయంలో గత నెల 8వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి గ్రంథాలయాధికారి సివి.కష్టారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు తప్పనిసరిగా పుస్తక పఠనం అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎద్దుల గోపాల్ రెడ్డి, మహమ్మద్ బేగ్, ఎల్లనాగయ్య, గోవింద రెడ్డి, మహబూబ్ బాషా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను నివారించండి







- జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న

కర్నూలు ప్రతినిధి, జూన్ 11, మనం న్యూస్: క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలు జరగకుండా నివారించాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం కల్లూరు మండలం లోని ఉలింద కొండ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్. ప్రద్యుమ్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన,తో కలసి తనిఖీ చేశారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్ పి.ఎస్. ప్రద్యుమ్న మాట్లాడుతూ గ్రామ సచివాలయాలలోని సిబ్బంది సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, గ్రామ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయానికి వచ్చిన గ్రామ సర్పంచ్ సుంకులమ్మతో మాట్లాడుతూ మీ గ్రామంలోని సచివాలయ సేవలు బాగున్నాయా సిబ్బంది ఎలా పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మీ గ్రామ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఒకవేళ జరుగుతుంటే మహిళా పోలీసులకు సమాచారం ఇచ్చి వివాహాలను నిలుపుదల చేయాలన్నారు. ప్రత్యేక అధికారి సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతిరోజు విధులకు ఎన్ని గంటలకు వస్తున్నారు వచ్చిన వెంటనే ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ వేస్తున్నారా, అని అడిగి తెలుసుకున్నారు, ఈ సచివాలయానికి జగనన్నకు చెబుదాం ద్వారా ఎన్ని ఫిర్యాదులు అందినాయి వాటిని పరిష్కరించారా అని అడగగా అడ్మిన్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించామని తెలియజేశారు. సచివాలయం ద్వారా గ్రీవెన్స్ తీసుకొనుచున్నారా ఇంకా ఏమైనా పెండింగ్ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు మహిళా పోలీసు తో మాట్లాడుతూ మీ సచివాలయ పరిధిలో బాల్య వివాహాలు ఏమైనా జరుగుతున్నాయా, దొంగతనానికి సంబంధించిన కేసులు ఏమైనా వచ్చాయా వస్తే వాటిని ఎలా పరిష్కరిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఎడ్యుకేషన్ సెక్రెటరీతో మాట్లాడుతూ మీ సచివాలయ పరిధిలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి. ఉంటే వాటిలో నాడు నేడు కింద పనులు ఏమైనా జరుగుతున్నాయా, అని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది వేరే గ్రామంలో నివాసం ఉంటున్నారా అని అడగగా స్పందించిన అడ్మిన్ సచివాలయ సిబ్బంది మొత్తం ఈ గ్రామంలో నివాసం ఉంటున్నారని తెలియజేశారు. ఏపీ సేవా పోర్టు ద్వారా ప్రజలకు సర్వీసులు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సచివాలయ పరిధిలోని ప్రజలకు సంక్షేమ పథకాలు తెలు సుకొనేలా వాటి వివరాలను నోటీస్ బోర్డ్ నందు ప్రదర్శించుతున్నారా అని అడిగి నోటీస్ బోర్డ్ ను పరిశీలించగా నోటీస్ బోర్డ్ నందు వివరాలు తెలుగులో ప్రజలకు అర్థమయ్యేలా స్పష్టంగా ఉండాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించామని ప్రత్యేక అధికారి అన్నారు. కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించారు అక్కడే ఉన్న భరత్ అనే చిన్న అబ్బాయిని, తగ్గ బరువు కు తగ్గ ఎత్తు ఉన్నాడా అని అబ్బాయి బరువును, అబ్బాయి ఎత్తును పరిశీలించారు. కేంద్రంలోని పిల్లలకు పౌష్టిక ఆహారము అందించాలని బాలామతం పిల్లలకు ఇస్తున్నారా, అని అక్కడే ఉన్న ఐసిడిఎస్ పిడీని అడిగి తెలుసుకున్నారు, అంగన్వాడీ కేంద్రంలో కరెంటు ఉన్నదా ఫ్యాన్లు ఉన్నాయా లైట్లు ఉన్నాయా త్రాగునీరు ఉన్నదా, టాయిలెట్స్ బాగా ఉన్నాయా అని అక్కడే ఉన్న అంగన్వాడి కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. ఉలిందకొండ బిసి కాలనీలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రత్యేక అధికారి తనిఖీ చేశారు. పాఠశాలలో నాడు నేడు క్రింద ఏమైనా పనులు జరుగుతున్నాయని కలెక్టర్ని అడిగారు. పాఠశాలకు విద్యార్థులు బాగా వస్తున్నారా ఈ పాఠశాల పరిధిలో పరిధిలో ఎంతమంది డ్రాపోర్ట్స్ ఉన్నారు ఉండేవారిని తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని వెంటనే ఉన్న డీఈవోను ఆదేశించారు. ఈ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా, ఈ పాఠశాలకు స్కూల్ మ్యాపింగ్ ఫండ్స్ వస్తున్నాయా, పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత ఉందా అని డీఈవో రంగారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో అమ్మ ఒడి పథకము ద్వారా ఎంతమంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని ప్రధానోపాధ్యాయుని అడగగా ఇక్కడ దాదాపుగా 651 మంది లబ్ధి పొందుతున్నారని, ప్రత్యేక అధికారికి వివరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ కొరకు సచివాలయాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. ఉల్లెందుకొండ గ్రామంలో నాలుగు పాఠశాలలు ఉన్నాయని వీటిలో ఒక పాఠశాలలో నాడు నేడు కింద పనులు పూర్తి అయినాయని మిగిలిన మూడు పాఠశాలల్లో నాడు నేడు క్రింద పనులు జరుగుతున్నాయని అన్నారు. అంగన్వాడి కార్యకర్త ఈ కేంద్రానికి కరెంటుఉంది ఫ్యాన్ ఉన్నది, లైటు సరిగా పని చేస్తలేదని మంచినీటి కొరకు ఓ ట్యాంకు కావాలని కోరి ఉన్నారని, అంగన్వాడీ కేంద్రానికి త్వరలో వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేపిస్తామని లైట్ కూడా వేయిస్తామని కలెక్టర్ అన్నారు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నాడు నేడు కింద నిధులు మంజూరయ్యాయని వీటితోనే ఈ పాఠశాలకు అదనపు గదులను నిర్మిస్తున్నామని నిర్మిస్తున్న అదనపు గదులను, నిర్మాణములో ఉన్న పాఠశాల వరండాను, పాఠశాల కాంపౌండ్ వాల్ ను ప్రత్యేక అధికారికి చూపించడం జరిగిందన్నారు. వీరి వెంట కర్నూల్ ఆర్డీవో హరిప్రసాద్, తహశిల్దార్ రమేష్, డిఈఓ రంగారెడ్డి, ఐసిడిఎస్ పిడి ఉమామహేశ్వరమ్మ, సర్వ శిక్ష అభియాన్ పి ఓ వేణుగోపాల్, పంచాయతి సెక్రెటరి యం. నాగేశ్వరరావు రహదారులు, భవనాల శాఖ సిబ్బంది, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన



డోన్, జూన్ 11, (మనం న్యూస్) : డోన్ నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వ అతిథి గహాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ బి కాంపౌండ్‌లో సుమారు మూడు కోట్ల వ్యాయంతో ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దిన నాలుగు గదుల బంగ్లాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్‌తో పాటు మీట్ చైర్మన్ శ్రీరాములు కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర పోతుల పాపిరెడ్డి మున్సిపల్ చైర్మన్ సప్త శైల రాజేష్, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, రవాణా రహదారుల భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, కర్నూ లు జిల్లా కలెక్టర్ సజన, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, కర్నూలు జిల్లా ఎస్పీ జి. కష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు.



## 47వ రోజు జల దీక్ష వలసలు ఆపండి.. రైతులను కాపాడండి



జూపాడు బంగ్లా, జూన్ 11, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలోని మండ్లెం, తంగడంచ, భాస్కరపురం గ్రామాల పరిధిలో ఉన్న 6వేల ఎకరాల మెట్ట భూములకు కష్ణ జలాలు తక్షణమే అందించాలనీ తాటిపాడు ఎత్తిపోతల పథకం ద్వార కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేసి తక్షణమే సాగునీరు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని, కష్ణా జలాలు నందికొట్కూరు నియోజకవర్గ రైతంగా హక్కని గ్రామ రైతులు అన్నారు. మండ్లెం గ్రామ రైతులు జలదీక్ష 47వ రోజుకి చేరుకున్న సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు సాగునీటి విషయంపై నోరు మెదపమెదపడం లేదని కనీసం ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకాలు తీసుకు రావడంలో విఫలం చెందారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, సాగునిటి అధికారులు స్పందించి మండ్లెం గ్రామ రైతాంగాని తాటిపాడు నుండి కొత్తగా లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని చలో కలెక్టరేట్ కు పిలిపిస్తామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సురేషు, శివప్రసాద్, అరుణ్, శ్రీను, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరం



పత్తికొండ, జూన్ 11, (మనం న్యూస్) : పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పత్తికొండ పట్టణంలో గల శాఖా గ్రంధాలయ కేంద్రంలో జూన్ 11 వ తారీఖు నా వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాలు శాఖా గ్రంధాలయ అధికారి రాం కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. మే నెల 8 వ తారీఖు నుండి జూన్ 11 వ తారీఖు వరకు దాదాపు 35 రోజులు పత్తికొండ శాఖా గ్రంధాలయంలో శాఖా గ్రంధాలయ అధికారి రాం కుమార్ అధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమాలకు పత్తికొండ మండల విధ్యా శాఖాధికారి మస్తాన్ వలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపాకులు వెంకటేశ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ గ్రంధాలయాల విజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా నాలెడ్జ్ పెరుగుతుంది తద్వార మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితం లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఒక మంచి పుస్తకాన్ని మించిన మిత్రుడు లేడని తెలియజేశారు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పల్లకీ ఉత్సవం



శ్రీశైలం, జూన్ 11, మనం న్యూస్ : లోకకల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమ ంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించ బడుతాయి.

## తంబలపల్లిను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



ములకలచెరువు, జూన్ 11, మనం న్యూస్: కరువు ప్రాంతంగా పేరు పొందిన తంబలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గూడుపల్లి, కాలువపల్లె గ్రామ పంచాయతీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 100శాతం అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో ప్రజల నుంచి పలు సమస్యలు అడిగి తెలుసుకునీ ఆ సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అంతేకాకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో లేకుండా సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే వారిపై చర్యలు తప్పవని సూచించారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ అశ్వని, ఎంపిపి సాయి లీలా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు రెడ్డెప్ప, రహ్మతి, రెడ్డప్ప శ్రీ, జయచంద్రకుమార్, రాంబాబు, మాజీ సర్పంచి రవీంద్రారెడ్డి, నాయకులు రవిశేఖర్రెడ్డి, కేశవరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుదర్శన్రెడ్డి, ఆముదాల మదుసూదన్రెడ్డి, విశ్వనాథ్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో జనరేటర్ సౌకర్యాన్ని కల్పించాలి




- వైద్యశాల అభివద్ధి కమిటీ సమావేశంలో చర్చించాలని తెలియదా ?
- ఎమ్మెల్యే స్పందించకపోతే పట్టణ బంద్ చేపడతాం
- సిపిఐ జిల్లా నాయకులు వి రఘురామమూర్తి

నందికొట్కూరు, జూన్, (మనం న్యూస్) : ప్రభుత్వ వైద్యశాలలో జనరేటర్ లేదని ఎమ్మెల్యే కు తెలియదా, పసిపిల్లలు, బాలింతలు, రోగులు వైద్యశాలలో కరెంట్ పోతే ఇబ్బందులు పడుతున్నారని కనీసం తెలియదా, వైద్యశాల అభివద్ధి కమిటీ సమావేశంలో చర్చించాలని తెలియదా ?, ఎమ్మెల్యే స్పందించకపోతే పట్టణ బంద్ చేపడతామని భారత కమ్యూనిస్టు పార్టీ నంద్యాల జిల్లా నాయకులు వి రఘురామమూర్తి హెచ్చరించారు. నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలకు మెరుగైనటువంటి వైద్యం అందించడానికి నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు జనరేటర్ సౌకర్యాన్ని కల్పించాలని పటేల్ సెంటర్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు వి. రఘురామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో వర్షాకాలం అయినందున ఈదురు గాలులకు, వర్షానికి కరెంటు పోయినప్పుడు జనరేటర్ సౌకర్యం లేక పసి పిల్లలు బాలింతలు వైద్యం కోసం వచ్చినటువంటి ప్రజలు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు హాస్పిటల్ అభివద్ధి కమిటీ సమావేశంలో అనేకసార్లు పాల్గొన్నారు. జనరేటర్ సౌకర్యం లేదని ఎమ్మెల్యేకు తెలియదా అని వారు ప్రశ్నించారు. పాలకులు ప్రభుత్వ అధికారులు కాలయాపన చేయకుండా మానవత దక్పథాన్ని ఆలోచించి పది రోజుల లోపు ప్రభుత్వ వైద్యశాలలో జనరేటర్ సౌకర్యం కల్పించాలని లేదంటే నందికొట్కూరు పట్టణంలో బందు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేంద్ర, ఎఐటియుసి పట్టణ నాయకులు శంకర్ నాయుడు, వీరస్వామి, హరిబాబు ,కె .ప్రసాద్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం





వెల్దుర్తి, జూన్ 11, (మనం న్యూస్) : వెల్దుర్తి గ్రంధాలయంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా గ్రంధాలయ అధికారిణి కవిత భాయి విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్దుర్తి గ్రంధాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్ హాజరై విద్యార్థిని విద్యార్థులకు బహుమ తులు అందజేశారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడు తూ వెల్దుర్తి గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహం ఉల్లాసంతో పాటు విజ్ఞా నాన్ని సంపాధించుకున్నారని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన విద్యార్థిని విద్యార్థులలో సజనాత్మకత, తెలివితేటలు ,విజయం సాధించాలనే తపన పెరుగుతాయని తెలిపారు. బహుమతులు గెలు చుకున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్య క్రమంలో వెల్దుర్తి గ్రంధాల అభివద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్ వెల్దుర్తి గ్రంధాలయ అధికారిని కవితా భాయ్, హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహ నాయుడు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జీవిత చరిత్ర – ప్రవచనాలు




పత్తికొండ, జూన్ 11, (మనం న్యూస్):పత్తికొండ నియోజక వర్గ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల పత్తికొండ పట్టణం లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి కల్యాణ మండపం లో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జీవిత చరిత్ర – ప్రవచనాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆర్య వైశ్య సంఘం నాయకులు మీడియాకు తెలియజేశారు. 11 వ తేదీ ఆదివారం నుండి 13 వ తారీఖు మంగళవారం వరకు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జీవిత చరిత్రను ప్రవచన కర్త వేమా సుబ్రహ్మణ్యం గుప్త తెలియజేస్తారని ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలియజేశారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జీవిత చరిత్రలో గల ముఖ్యమైన ఘట్టాలను ఆదిశక్తి, పార్వతి, శచీదేవి, అంశ శంఖలాలలో శ్రీ వాసవీ దేవి ఏ అంశమునకు చెంది ఉన్నది, వాసవీ విరుపాక్షులకు నామకరణం ఏ ఆధారంతో చేశారు, విష్ణువర్ధనుని పూర్వ వంశ క్రమములు ఏమిటి, వారి వంశములలో ఉద్భవించిన మహానీయులు ఎవరు, వారి చరిత్ర ఏమిటి, వాసవీ దేవి చూపిన మహత్యం లీలలు ఏమిటి, ఏయే రూపాలలో ఎన్నిసార్లు విశ్వరూపాలు చూపించినది ఇలాంటి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి చరిత్రను మూడు రోజుల పాటు పత్తికొండ లోని శ్రీ వాసవీ కల్యాణ మండపం లో ప్రవచన కర్త వేమా సుబ్రహ్మణ్యం గుప్త తెలియజేస్తారని ఆర్య వైశ్య సంఘం నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



## బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు నిలపండి

శ్రీకాళహస్తి, జూన్ 11, మనం న్యూస్: విద్యార్థుల భవిష్యత్తుపై వారి కుటుంబ సభ్యుల జీవితాలు కూడా ఆధారపడి ఉన్నాయని బాగా చదివి వారికీ మంచి పేరు తీసుకు రావాలని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. ప్రతి ఒక్కరూ బాగా చదువు కొని కుటుంబ సభ్యులను సంతోషంగా చూసుకోవాలని ఆయన సూచించారు. ఆదివారం పట్టణంలోని ఆక్స్ఫర్డ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయన పాల్గొన్నారు. అయనతో పాటు, దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ, టౌన్ టాపర్స్ కు, కళాశాల గేమ్స్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ కాలేజ్ కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,కంట ఉదయ్ కుమార్, సుబ్బరామిరెడ్డి, రవీంద్ర ప్రసాద్,ఢిల్లీ బాబు రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి,మున్నా రాయల్, చంద్రశేఖర్,పవన్ రాయల్, మొగరాల గణేష్, అట్ల రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కనుల విందుగా జరిగిన రబ్బాని గ్రూప్స్ వివాహ వేడుక



నందికొట్కూరు టౌన్, జూన్ 11, (మనం న్యూస్): కర్నూలు నగరంలో జి.ఆర్.సి ఫంక్షన్ హాల్లో నందికొట్కూరు వాస్తవ్యులు రబ్బానీ గ్రూప్స్ చైర్మన్ హల్-హజ్-హాజీ మొల్ల మహబూబ్ సాహెబ్ కుమారుడు మొల్ల. ముజుబుర్ రహిమాన్ ఏకైక పుత్రుడు నవాజ్ షరీఫ్ వివాహ వేడుక ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా నంద్యాల పార్ల మెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్ర పాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని రబ్బాని బ్రదర్స్ కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని మర్యాదపూర్వకంగా వారికి ఆహ్వానం పలికారు అనంతరం వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యు లు తోగూరు ఆర్థర్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి చెరుకుచర్ల రఘురామయ్య, నందికొట్కూరు వైసీపీ నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

## భగ్గుమంటున్న కూరగాయల ధరలు

### కిలో టమోటా రూ.60.. పచ్చిమిర్చి రూ.120

కర్నూలు, జూన్ 11, మనం బ్యూరో : నిత్యవసర వస్తువుల ధరలతో పాటు కూరగాయల ధరలు ప్రస్తుతం మార్కెట్లో భగ్గుమం టున్నాయి. ఒకప్పుడు అతి తక్కువ ధరకు లభించే కూరగాయలు ప్రస్తుతం వినియోగదారులను మరింత గాయ పరుస్తున్నాయి. కిలో టమేటా మార్కెట్లో ఐదు రూపాయలు లేదా పది రూపాయలకు లభించేవి. ఒకప్పుడు టమోటా వినియోగదారులు కొనే పరిస్థితి లేకపోవడంతో రైతులు వాటిని పొలం గట్లు, పొలాలు, రోడ్లలో పారవేసేవారు. అలాంటి టమోటా ప్రస్తుతం కిలో 60 రూపాయల పైన ధర పలుకుతోంది. ఇక పచ్చి మిరప ధరలు రోజుకో విధంగా మారుతున్నాయి. కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతున్న డంతో మార్కెట్లు కూడా బంద్ చేసే పరిస్థితి నెలకొంది. కూరగా యల ధరలు పెరగడానికి నిరసిస్తూ రెండు రోజుల క్రితం ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్ ను బందు పాటించారు. ఇలాంటి పరిస్థితి జిల్లాలోని మరికొన్ని కూరగాయల మార్కెట్లలో నెలకొంటోంది. కిలో పచ్చిమిర్చి ప్రస్తుతం 120 రూపాయలు ధర పలుకుతుంది. అలాగే బీరకాయలు 60 రూపాయలు, చెవుల కాయలు 60, రూపాయలు, వంకాయలు 60 రూపాయలు, ఇతర ఏ కూరగాయలు తీసుకున్న 60 రూపాయలకు పైనే ధర పలకడంతో వినియోగదారులు కూరగాయలను కొనలేని పరిస్థితి నెలకొంది. ధరలు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకునే నాధుడే లేకపోవడంతో వినియోగదారులు ఆందోళన బాట పడుతున్నారు. అధికార యంత్రాంగం చొరవ తీసుకుని నిత్యవసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు కూడా తగ్గించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## ల్యాండ్ స్కామ్ అంటే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణే

(మొదటిపేజీ తరువాయి)

పెడతామని బీజేపీ హామీ ఇచ్చిందని.. ఆ హామీని గత ప్రభుత్వ హయాంలో ఎందుకు నెరవేర్చలేదని మాజీ మంత్రి పేర్ని నాని నిలదీశారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీజేపీ 2019 మేనిఫెస్టోలో అమరావతిలో జరిగిన భూ ఆక్రమణలపై విచారణ జరగాలని అన్నారు. ఆ ల్యాండ్ స్కాం మీద విచారణ జరిపిస్తామని మేనిఫెస్టోలోనూ పెట్టారు. మరి, ఇప్పుడు టీడీపీ పాటను బీజేపీ వాళ్లు ఎందుకు అందుకున్నారో అయోధ్య రాముడికే తెలియాలి. బీజేపీ అధ్యక్షుడు నడ్డా మర్యాద మీరితే.. ఒక అట్టుకు రెండు అట్లు పెట్టాల్సి వస్తుందని సుతి మెత్తగా చెబుతు న్నాం. మనువు బీజేపీతో మనస్సు చంద్రబాబుతో ఉన్న సీఎం రమేష్, సత్య కుమార్, సుజనా చౌదరి లాంటి వారి మాయమాటల్ని బుర్రకు ఎక్కించుకుని మాట్లాడితే మీ ఖర్మ నడ్డా గారని పేర్ని నాని అన్నారు. కర్నూలులో హైకోర్టు పెడతామని బీజేపీ మేనిఫెస్టోలోనే పెట్టింది. ఆ హామీని గత ప్రభుత్వ హయాంలో ఎందుకు నెరవేర్చలేదని పేర్ని నాని ప్రశ్నించారు.

# సీఎం ఉన్నత లక్ష్యాలు పేదలకు ఎంతో మేలు

- వైఎస్ఆర్సీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్

కర్నూలు ప్రతినిధి, జూన్ 11, (మనం న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నత లక్ష్యాలు పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయని వైఎస్ఆర్సీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్ కొనియాడారు. వైఎస్ఆర్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసీ కాలేజీలో అభివద్ధి పథంలో మన ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. డాక్టర్ ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు వైఎస్ఆర్సీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ హరికష్ణారెడ్డి, డాక్టర్ కష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆలోచనల ఫలితంగా ఆంధ్రప్రదేశ్లో వైద్య రంగం అద్భుత ప్రగతి సాధించిందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, భవిష్యత్లోనూ సాధ్యం కాదనేలా విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. ఏపీలో వైద్య ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని అన్నారు. ఏపీ ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఎంతో కషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో ఏపీలో వైద్య, ఆరోగ్య రంగం అభివద్ధికి



రూ.16 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి 5 వేల మందికి ఒక సబ్ సెంటర్ ఉండాలని చెబితే, ఏపీలో ప్రతి 2 వేల జనాభాకు ఒక హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. గ్రామీణ వైద్య విభాగం బలోపేతానికి 10,032 వైఎస్సార్ హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు, 67 రకాల మందులను ప్రభుత్వమే గ్రామీణులకు ఉచితంగా అందిస్తోందన్నారు. టెలీ మెడిసిన్ ద్వారా పేదలకు ఉచితంగా స్పెషలిస్టు వైద్య సేవలను అందిస్తోందని, రోజూ 60 వేల కాల్స్ వస్తున్నాయని తెలిపారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని రాష్ట్రంలో తెచ్చామని చెప్పారు. దీని ద్వారా గ్రామీణులకు స్థానికంగానే ఉచితంగా ఓపీ సేవలు, వైద్య పరీక్షలు, మందులు అందుతున్నాయని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ.2,750 కోట్లు, సెకండరీ వైద్య విభాగానికి రూ.1,223 కోట్లు, టెర్షియరీ వైద్య విభాగం మెరుగుకు రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వివరించారు. 2007లోనే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చారని, సీఎం వైఎస్ జగన్ ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ పథకం ద్వారా నిజమైన హెల్త్ కవరేజిని ఏపీ సాధించిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3,255 చికిత్సలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏపీనే అని చెప్పారు. నేడు అదే పథకాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పేరుతో అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్య ఆసరా పథకం ద్వారా ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగులు కోలుకునే సమయంలో రోజుకు రూ.225 నుంచి నెలకు రూ.5 వేల వరకు సీఎం వైఎస్ జగన్ ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని డాక్టర్ సతీష్ కోరారు. వైస్సార్ ఇస్తున్న అన్నీ పథకాల గురించి వివరించారు. వైయస్సార్ ప్రభుత్వం 90% ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేశ్వర్, వైసిపి నాయకులు ప్రతాప్ రెడ్డి, కర్నూలు 17 వార్డు ఇన్చార్జి రవిబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షా గో బ్యాక్..




## వామపక్షాల పిలుపు

కర్నూలు ప్రతినిధి, జూన్11, మనం న్యూస్ : విశాఖ నగరంలో జరుగు బహిరంగ సభలో పాల్గొనడానికి వస్తున్న కేంద్రహోం శాఖ మాత్యులు అమి త్ షా (మా రాష్ట్రానికి రా వద్దు) గో బ్యాక్ అను నినా దంతో ఆదివారం వాపక్ష పార్టీల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగిం ది. ఈ సందర్భంగా సి.పి.ఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రా జశేఖర్ అధ్య క్షతన జరిగినసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.ఎస్.రా. దాకష్ణ, సి.పి.ఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సి.పి.ఐ (ఎం. ఎల్) జిల్లా నాయకులు నరసింహులు, వెంకటేశులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ (బిజెపి) ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది సంవ త్సరములు పూర్తి చేసుకున్నది. అధికారంలోకి రాకముందు కొత్తగా ఏర్పాటు అయ్యే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 కాదు 15 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని, వెనుకబడిన ఏడు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని, కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతా మని వీటితోపాటు వైద్య విద్య ఉన్నత సంస్థలు ఏర్పాటు చేస్తా మని వాగ్దానం చేశారు.ఈ వా గ్దానాల లో ఏ ఒక్కటి అమలు చేయకపోగా, పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి దానిని పూర్తి చేయడానికి తగిన నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ మరోపక్క విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అను నినాదంతో 33 మంది ప్రాణత్యాగాలతో వందమందిపె బడి ప్రజాప్రతి నిధుల రాజీనామా లతో సాధించుకున్న విశాఖ ఉ క్కు పరిశ్రమను అమ్మడానికి పూనుకున్నది. ఈ పరిశ్రమ ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నది. దాదాపు రెండు లక్షల కోట్ల పైబడి విలువ గలిగిన ఈ పరిశ్రమను కారు చౌకగా తన అన్యాయులైన కార్పొరే ట్ శక్తులకు కట్టబెట్టడం దుర్మా గ్గమైన చర్య. పరిశ్రమ ప్రైవేటు కంటే వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరిశ్రమ పరిరక్షణ కమిటీ ఏర్పడి దాదాపు 800 రోజులుగా ఆం దోళన చేస్తున్న ఏమాత్రం పట్టిం చుకోని కేంద్ర పాలకులు ఏ ము ఖం పెట్టుకొని ఆంధ్రప్రదేశ్క ువస్తున్నారో అర్థం కావడం లేదు. ఏ ఒక్క విభజన హామీలను అ మలు చేయకుండా,ఉన్న ఒక్క భారీపరిశ్రమను కార్పొరేట్ శక్తు లకు కట్టబెట్టాలనుకున్న పాల కులకు (ప్రధానమంత్రి మరియు మంత్రులు) ఆంధ్రప్రదేశ్లో పర్య టించే నైతిక హక్కు లేదు.అం దు భాగంగా ఆదివారం విశాఖపట్నంలో జరుగు తున్న బహిరంగ సభలో పాల్గొ నడానికి వస్తున్న రెశాఖ మంత్రి అమిత్ షాకు గో బ్యాక్ (మా రాష్ట్రం నుంచి వెనక్కి వె ళ్ళిపో) నినాదంతో రాష్ట్ర వ్యా ప్తంగా నిరసన కార్యక్రమాలను చేస్తున్నాము. ఇటువంటి ఆందో ళనలు విభజన హామీలను అ మలు చేసేంతవరకు విశాఖ ఉ క్కు పరిశ్రమ ప్రైవేటు కాండను ఉపసంహరించుకునేంతవరకు చేస్తూనే ఉంటాము.వామపక్షా లు ప్రజాసంఘాలు చేసే పోరా టాలకు ప్రజలందరూ సహకరిం చవల సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.వీ నారాయణ, సి.పి.ఎం నగర కార్యదర్శి టి.రాముడు, సిపిఐ నగర నాయకులు నాగరాజు, ఈశ్వర్, సి.పి.ఎం నగర నాయకులు విజయ్, సాయిబాబా, సుధాకరప్ప,అబ్దుల్ దేశాయ్, శరీష్,యేసు, రమిజాభీ, కార్మిక, ప్రజాసంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యానాదనలు ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు

- ఆగస్టులో విజయవాడ కేంద్రంగా లక్ష మందితో యానాది గర్జన
- యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి
- యానాదుల పొలిటికల్ ఫోరం వెల్లడి

తిరుపతి, జూన్ 11, మనం న్యూస్ : రాష్ట్రంలో 10 లక్షలు ఉన్న యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ కేంద్రంగా ఆగస్టులో లక్షమందితో యానాది గర్జన నిర్వ హించనున్నట్లు యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కెసి పెంచలయ్య తెలిపారు. ఆదివారం తిరుపతి లోని గిరిజన భవన్ లో యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్రంలోని 8 జిల్లాల నుంచి యానాది సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో చర్చించి పలు తీర్మానా లు ఏకగ్రీవంగా చేయడమైనది. యానాదులకు ఎమ్మెల్సీ, ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ యానాదులకు ఇవ్వాలి. యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్, ఎమ్మెల్సీ ఎస్టీ కమిషన్ సభ్యులుగా



కూడా యానాదులకు అవకాశం ఇవ్వలేదన్నారు. యానాదుల జనాభా అధికంగా ఉన్న కోవూరు ఎమ్మెల్యే సీటును యానాదులకు కేటాయించా లి విజయవాడలో జరిగే యానాది గర్జన లో రాజకీయ నిర్ణయం ప్రకటిస్తాం. యానాదులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకునే పార్టీలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస చక్రవర్తి, యందేటి వెంకటసుబ్బయ్య చేవూరు సుబ్బారావు, చెంబేటి ఉష, బాపట్ల బ్రహ్మయ్య, శ్రీమంతుల రామయ్య, సరస్వతమ్మ, పరిమళ గోపి, చందమామల కోటయ్య, పులి శ్రీనివాసులు, తిరుమల శెట్టి శ్రీనివాసులు, చెంగల్ రాయులు, విజయ్ కుమార్, తలపల చెంచు మల్లికార్జున, యల్లంపాటి వెంకట రమణ పాల్గొన్నారు.

# బండి మెట్ట పొట్టి శ్రీరాములు పాఠశాల పనులను వెంటనే ప్రారంభించాలి : సిపిఎం



కర్నూలు ప్రతినిధి, జూన్ 11, మనం న్యూస్ : కర్నూలు నగరంలోని మూడవ వార్డు బండి మెట్ట పరిధిలోగల శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ పాఠశాల లో నాడు నేడు కింద ఉన్నత పాఠశాల పాత బిల్డింగ్ ను కూల్చే సి కొత్త బిల్డింగ్ కట్టడం కోసం పునాదులు కూడా తవ్విసుమారుగా 6 నెలలు అయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల పరిస్థితి ఉందని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు, మొహమ్మద్ షరీఫ్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డి పార్వతయ్య, శాఖ కార్యదర్శి షేక్షావలి ఘాటుగా విమర్శించారు. రేపు 12వ తేదీ నుంచి స్కూల్స్ తిరిగి ప్రారంభం అవుతాయని ఈ యొక్క స్కూలు చుట్టుపక్కల ఉండే మూడు నాలుగు వార్డులలో విద్యార్థులకు సెంటర్ గా ఉండి ఆ రకంగా ఉపయోగకరంగా ఉండేదని ఇప్పుడు పడగొట్టి నాడు నేడు కింద పునాదులను తవ్వి ప్రమాదానికి లోన అయ్యే అవకాశం ఉంది కాబట్టి తక్షణమే బిల్డింగ్ కట్టేంతవరకు సేఫ్ టు వాల్ కట్టాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తూ ఉన్నాం. నగరపాలక సంస్థ కమిషనర్ జిల్లా కలెక్టర్లు పర్యటించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు అసౌకర్యంగా ఉండే పరిస్థితికి కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని పనులు త్వరగా ప్రారంభించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తూ ఉన్నాం. ఏ పక్షంలో వార్డు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.



## ముగిసిన వేసవి విజ్ఞానశిఖరాలు

గడివేముల, జూన్ 11, (మనం న్యూస్):గడివేముల శాఖ గ్రంధాలయం నందు గ్రంధాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో 08-05-2023 నుండి 11-06-2023 వరకు పాఠ శాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించబడుతున్న ఉచిత వేస వి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి అర్బీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయము విజ్ఞానానికి నిలయమని గ్రంధాలయాలు ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు అలాగే గ్రంధాలయాల సేవల ను విస్తతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే డిజిటల్ లైబ్రరీలు తీసుకొచ్చినట్లు పేర్కొ న్నారు. శ్రీ రాజరాజేశ్వరి హై స్కూల్ హెచ్ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ రోజు పుస్తక పఠనంవలన ఆలోచించే శక్తి పెరగ డంతోపాటు మంచి ఆలోచనలతో మంచి నిర్ణయాలు తీసుకుని మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. కాలం చాలా విలువైన ది కనుక సమయము వధా చేయకుండా సద్వినియోగం చేసు కోవాలన్నారు. సింగిల్ విండో చైర్మన్ పి.చంద్రశేఖర్ రెడ్డి మా ట్లాడుతూ గ్రంధాలయాలలో లభించే మహనీయుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా జీవితంలో ఎదిగేందుకు ఎంతగా నో ఉపయోగపడతాయన్నారు. అనంతరం సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థినివిద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లవరం రాంభూపాల్ రెడ్డి, గ్రామ ప్రజలు, సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు రామ్ ప్రసాద్ బిస్మిల్ సేవలు చిరస్మరణీయం

- సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి

డోన్, జూన్ 11, మనం న్యూస్ : భారత స్వాతంత్ర్య సమరయోధుడు రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్భంగా డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీరామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్భంగా



వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. రామ్ ప్రసాద్ బిస్మిల్ 11 జూన్ 1897న జన్మించారు. భారతీయ విప్లవకారుడు, స్వాతంత్ర సమరయోధుడు, రామ్,ఆగ్యాత్,బిస్మిల్ వంటి కలంపేర్లతో హిందీ, ఉర్దూ భాషల్లో దేశభక్తి కవితలు రాసిన కవి. కానీ ఆయన బిస్మిల్ అన్న పేరుతోనే ప్రఖ్యాతులయ్యారు. స్వామి దయానంద సరస్వతి రాసిన సత్యార్థ్ ప్రకాష్ పుస్తకం స్ఫూర్తినివ్వగా,హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సంస్థ వ్యవస్థాపక సభ్యుల్లో బిస్మిల్ కూడా ఒకరు. భగత్సింగ్ ఆయనను ఉర్దూ, హిందీ భాషల్లో గొప్ప కవిగా ప్రశంసించేవారు. కవిత్వ రచనతో పాటుగా ఆయన ఆంగ్లం నుంచి కేథరీన్, బెంగాలీ నుంచి బోల్షెవికోంకీ కర్తూత్ పుస్తకాలను హిందీలోకి అనువదించారు. సర్ఫరోషీకీ తమన్నాతో సహా అనేక స్ఫూర్తిదాయకమైన దేశభక్తి గీతాలు రచించారు. 19 డిసెంబర్ 1927 స్వర్గస్తులైనారు. మన మందరం స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు.

# చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా.. ఏకైక జట్టుగా..!



లండన్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2021–23 టైటిల్ను ఆస్ట్రేలియా సొంతం చేసుకుంది. భారత్తో జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆసీస్ 209 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది.ఈ విజయంతో తొలిసారి టెస్ట్ ఛాంపియన్షిప్ గెలుచుకున్న ఆసీస్.. అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. క్రికెట్ చరిత్రలోనే అన్నీ ఐసీసీ ట్రోఫీలు గెలిచిన ఏకైక జట్టుగా నిలిచింది. ఇప్పటికే ఐదు సార్లు వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా, రెండు ఛాంపియన్స్ ట్రోఫీలను, ఒక టీ20 ప్రపంచకప్ను గెలుచుకుంది. తాజాగా డబ్ల్యూటీసీ ట్రోఫీ కూడా గెలిచి మొత్తం 9 ఐసీసీ టోర్నీల్లో ఛాంపియన్గా నిలిచింది. క్రికెట్ చరిత్రలోనే అత్యంత సక్సెస్ఫుల్ టీమ్గా ఆసీస్ నిలిచింది.ప్యాట్ కమిన్స్ టెస్ట్ కెప్టెన్సీ స్వీకరించిన తర్వాత ఆసీస్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీలో యాషెస్ సిరీస్ను 4–0తో కైవసం చేసుకున్న ఆసీస్.. టెస్టొ నెంబర్ వన్ టీమ్గా నిలిచింది. డబ్ల్యూటీసీ టైటిల్ గెలవడంతో పాటు పాకిస్థాన్ను సొంతగడ్డపై ఓడించింది.

మరోవైపు భారత్ మాత్రం గత తొమ్మిది ఐసీసీ టోర్నీల్లో ఓటమిపాలైంది. ఇందులో నాలుగు సార్లు ఫైనల్లో ఓడిన భారత్.. మరో నాలుగు సార్లు సెమీఫైనల్లో వెనుదిరిగింది. ఒక్కసారే లీగ్ దశలో ఇంటిదారిపట్టింది.444 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ 234 పరుగులకు కుప్పకూలింది. విరాట్ కోహ్లీ(78 బంతుల్లో 7 ఫోర్లతో 49), అంజిక్యా రహానే(108 బంతుల్లో 7 ఫోర్లతో 46), రోహిత్ శర్మ(60 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయన్ నాలుగు వికెట్లు తీయగా.. స్కాట్ బోలాండ్ మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్కు రెండు వికెట్లు దక్కగా.. ప్యాట్ కమిన్స్కు ఓ వికెట్ దక్కింది.

| నెంబర్ | ట్రోఫీ | ప్రత్యర్థి | సంవత్సరం | కెప్టెన్ |
|---|---|---|---|---|
| 1 | వన్డే ప్రపంచకప్ | ఇంగ్లండ్ | 1987 | అలన్ బోర్డర్ |
| 2 | వన్డే ప్రపంచకప్ | పాకిస్థాన్ | 1999 | స్టీవ్ వా |
| 3 | వన్డే ప్రపంచకప్ | భారత్ | 2003 | రికీ పాంటింగ్ |
| 4 | ఛాంపియన్స్ ట్రోఫీ | ఛాంపియన్స్ ట్రోఫీ | 2006 | రికీ పాంటింగ్ |
| 5 | వన్డే ప్రపంచకప్ | శ్రీలంక | 2007 | రికీ పాంటింగ్ |
| 6 | ఛాంపియన్స్ ట్రోఫీ | న్యూజిలాండ్ | 2009 | రికీ పాంటింగ్ |
| 7 | వన్డే ప్రపంచకప్ | న్యూజిలాండ్ | 2015 | మైకేల్ క్లార్క్ |
| 8 | టీ20 ప్రపంచకప్ | న్యూజిలాండ్ | 2021 | ఆరోన్ ఫించ్ |
| 9 | డబ్ల్యూటీసీ | భారత్ | 2023 | ప్యాట్ కమిన్స్ |



# ఇంత చెత్తగా ఆడితే ఎలా గెలుస్తాం : రాహుల్

లండన్: ఆస్ట్రేలియాతో వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్లో తమ ఓటమికి ఎలాంటి సాకులు లేవని టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ అన్నాడు. ఈ మ్యాచ్ జరిగిన ఐదు రోజులు టీమిండియా బెస్ట్ క్రికెట్ ఆడలేకపోయిందన్నాడు. జట్టు చెత్త ప్రదర్శనే ఓటమికి ప్రధాన కారణమని అంగీకరించాడు. ఆదివారం ముగిసిన డబ్ల్యూటీసీ 2023 ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆస్ట్రేలియా 209 పరుగుల భారీ తేడాతో గెలుపొంది విశ్వవిజేతగా నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రాహుల్ ద్రవిడ్.. ఈ ఓటమికి ఎవర్నీ నిందించాల్సిన పనిలేదని, ఆస్ట్రేలియా అత్యుత్తమ ఆట తీరుతో ఛాంపియన్గా నిలిచిందని కొనియాడాడు. తమ జట్టు అన్ని విభాగాల్లో విఫలమైందన్నాడు. 'ఈ పిక్పై 444 పరుగుల లక్ష్యాన్ని చేధించడం చాలా కష్టం. అయితే గత రెండేళ్లలో మేం కఠిన పరిస్థితుల నుంచే పుంజుకొని విజయాలందుకున్నాం. ఈ తరహా భారీ లక్ష్యాలను చేధించాలంటే భారీ భాగస్వామ్యం అవసరం. మా జట్టులో పెద్ద ప్లేయర్లు ఉన్నా.. ప్రత్యర్థి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.అయితే ఇది 469 పరుగులు చేయాల్సిన పిచ్ ఏ మాత్రం కాదు. మేం తొలి ఇన్నింగ్స్లో సరిగ్గా బౌలింగ్ చేయలేదు. సరైన లైన్ అండ్ లెంగ్త్లో బౌలింగ్ చేసినా.. కాస్త వైడ్గా వేయడం ప్రత్యర్థికి కలిసొచ్చింది. పిచ్పై గడ్డి ఉండటంతో పాటు మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతోనే టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాం. సాధారణంగా ఇంగ్లండ్లో ఈజీగా బ్యాటింగ్ చేయడం చూస్తుంటాం. ముఖ్యంగా చివరి రెండు రోజులు బౌలింగ్కు ఏ మాత్రం సహకారం లభించదు. మేం 70/3 మంచి ఆరంభాన్నే అందుకున్నాం. కానీ ఆ తర్వాతే చేతులెత్తేసాం. ఈ మ్యాచ్లో మా స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయాం. ముఖ్యంగా గత ఐదు రోజుల్లో మా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చలేకపోయాం.షెడ్యూల్ కూడా చాలా టైట్గా ఉంది. ఐపీఎల్ తర్వాత డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రిపరేషన్స్ కోసం కొన్ని వారాల సమయమే దక్కింది. ఎలాంటి టూర్ గేమ్స్ కూడా లేవు. ఈ విషయంలో ఎవర్నీ నిందిచాలనుకోవడం లేదు. అద్భుతంగా ఆడిన ఆస్ట్రేలియాను మాత్రమే అభినందిస్తున్నా.'అని రాహుల్ ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.444 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ 234 పరుగులకు కుప్పకూలింది. విరాట్ కోహ్లీ(78 బంతుల్లో 7 ఫోర్లతో 49), అంజిక్యా రహానే(108 బంతుల్లో 7 ఫోర్లతో 46), రోహిత్ శర్మ(60 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయన్ నాలుగు వికెట్లు తీయగా.. స్కాట్ బోలాండ్ మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్కు రెండు వికెట్లు దక్కగా.. ప్యాట్ కమిన్స్కు ఓ వికెట్ దక్కింది.

# ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒక్క మ్యాచే ఉంటుంది..


## రోహిత్ శర్మకు ప్యాట్ కమిన్స్ కౌంటర్!

లండన్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ విజేతను ఒక్క మ్యాచ్తో తేల్చడం సరికాదన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యలపై ఆస్ట్రేలియా సారథి ప్యాట్ కమిన్స్ భిన్నంగా స్పందించాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ను మూడు మ్యాచ్ల సిరీస్తో కాకపోతే 16 టెస్ట్ల సిరీస్తో నిర్ణయించినా తమకు అభ్యంతరం లేదన్నాడు. కాకపోతే ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒక్క మ్యాచ్తోనే విజేతను నిర్ణయిస్తారని తెలిపాడు.భారత్తో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆసీస్ 209 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో తొలి డబ్ల్యూటీసీ టైటిల్ గెలుచుకున్న ఆస్ట్రేలియా.. క్రికెట్లో ఉన్న అన్నీ ఐసీసీ ట్రోఫీలు గెలుచుకున్న తొలి జట్టుగా చరిత్రకెక్కింది.ఈ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ.. రెండేళ్ల పాటు సాగే వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ విజేతను ఒక్క మ్యాచ్తో తేల్చడం సరికాదన్నాడు. మూడు మ్యాచ్ల సిరీస్తో విజేతను తేల్చడం ఆదర్శంగా ఉంటుందని ప్రతిపాదించాడు. అయితే ఈ ప్రతిపాదనను ప్యాట్ కమిన్స్ ముందు ప్రస్తావించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'మేం ఇప్పటికే డబ్ల్యూటీసీ ట్రోఫీని గెలుచుకున్నాం. డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ను 3 మ్యాచ్ల సిరీస్తో కాకపోతే 16 మ్యాచ్ల సిరీస్తో నిర్వహించ వచ్చు. ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒకే మ్యాచ్తో ఆటగాళ్లు పతకాలు సాధిస్తారు.'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు. అయితే డబ్ల్యూటీసీ ఫైనల్ను మూడు మ్యాచ్ల సిరీస్ ఫార్మాట్లో నిర్వహించాలనే ప్రతిపాదన రావడం ఇదే తొలిసారి కాదు. డబ్ల్యూటీసీ 2019–21 ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఓడిన తర్వాత అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ, రవి శాస్త్రి ఇవే వ్యాఖ్యలు చేశారు. కానీ ఐసీసీ పట్టించుకోలేదు. ఆ దిశగా బీసీసీఐ కూడా ఒత్తిడి చేయలేదు. దాంతో అంతా మరిచిపోయారు.తీరా రెండేళ్ల తర్వాత టీమిండియా మళ్లీ ఫైనల్లో ఓడిపోవడంతో ఈ ప్రతిపాదనను మళ్లీ తీసుకొచ్చారు. అయితే ఈ పద్ధతిని కొందరు ఆహ్వానిస్తుంటే మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. ఓటమికి ఇదో సాకుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారని కొందరంటే.. రెండేళ్ల పాటు జరిగే టోర్నీలో విజేతను ఒక్క మ్యాచ్తో తేల్చడం సరికాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అప్కమింగ్ సైకిల్లోనైనా ఐసీసీ ఈ ప్రతిపాదనను సీరియస్గా తీసుకుంటుందో లేదో చూడాలి.

మనం సినిమా
manamcinema

# బ్రో టీజర్పై ఇంట్రెస్టింగ్ అప్డేట్.!

ప్రస్తుతం మన టాలీవుడ్లో తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ చిత్రాల్లో అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న డివోషనల్ ఎంటర్టైనర్ చిత్రం బ్రో ది అవతార్ కూడా ఒకటి. మరి వెర్సటైల్ నటుడు, దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై మేకర్స్ ఎప్పటికప్పుడు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ కూడా ఇస్తుండగా ఫ్యాన్స్ అయితే ఎప్పుడు నుంచో ఈ టీజర్ కోసం చూస్తున్నారు. మరి ఈ అవైటెడ్ టీజర్పై సముద్రఖని లేటెస్ట్ గా అప్డేట్ ఇచ్చినట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం సినిమా టీజర్ వర్క్ కూడా నడుస్తుంది అని మంచి సమయం చూసి అతి త్వరలోనే టీజర్ ని అయితే రిలీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ఈ చిత్రానికి అయితే డబ్బింగ్ పనులు కూడా శరవేగంగా కంప్లీట్ అవుతున్నాయని కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రానికి అయితే థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జూలై 28న అయితే గ్రాండ్గా ఈ సినిమా రిలీజ్ కాబోతుంది.




# నిర్మాతలను భయపెడుతున్న మృణాల్




బాలీవుడ్లో వరుస సినిమాలు చేస్తూనే బుల్లి తెరపై కూడా సందడి చేసింది మృణాల్ ఠాకూర్. ఈమె తెలుగులో సీతారామం సినిమా ద్వారా మంచి ఆదరణ పొందింది. సీతారామం సూపర్ హిట్ తో ఈ అమ్మడు తెలుగులో వరుసగా సినిమాలు చేస్తుందని అంతా కూడా అనుకున్నారు. కానీ ఇప్పటి వరకు నానితో మాత్రమే నటించేందుక ఓకే చెప్పిందని తెలుస్తుంది.. ఆ సినిమా షూటింగ్ కూడా ముగింపు దశకు చేరుకున్నదని సమాచారం.. ఆ తర్వాత తెలుగు లో మృణాల్ నటించబోతున్న సినిమా ఏంటి అంటే ఇప్పటి వరకు క్లారిటీ అయితే లేదు. ఇక మృణాల్ ను ఇటీవల ఒక ప్రముఖ నిర్మాత యంగ్ హీరో సినిమా కోసం సంప్రదించాడని సమాచారం.. కానీ మృణాల్ మాత్రం తన పారితోషికంతో నిర్మాతను భయపెట్టిందట. ఒక వైపు బాలీవుడ్లో కూడా ఆమెకు ఫ్లాప్స్ వస్తున్నాయి.. మరో వైపు తెలుగులో పెద్దగా ఆఫర్లు కూడా ఆమెకు రావడం లేదు. అయినా కూడా ఈమెకు వచ్చిన ఆఫర్ల గురించి పారితోషకం విషయంలో అంత పట్టింపు ఎందుకు అంటూ కొందరు కామెంట్స్ కూడా చేస్తున్నారు. ఈ స్థాయిలో ఆఫర్లు వస్తున్న కూడా ఇలాంటి సమయంలో పారితోషికం కారణంగా నో చెప్పడం అస్సలు కరెక్ట్ కాదు అనేది ఇండస్ట్రీ వర్గాల వారి అభిప్రాయం. ప్రస్తుతం మృణాల్ హిందీ లో చేస్తున్న సినిమాల లో భారీ చిత్రాలు అయితే ఏమీ లేవు. అయిన కూడా టాలీవుడ్ లో సినిమా ఒప్పుకోవట్లేదు అంటే కచ్చితంగా ఆమెకు సౌత్ సినీ ఇండస్ట్రీ అంటే చిన్న చూపు ఉంది అంటూ కొందరు సోషల్ మీడియా లో ఆమె పై కామెంట్స్ చేస్తున్నారు. ఆ మధ్య ఒక ఇంట ర్వ్యూలో ఈమె మాట్లాడుతూ తనకు తెలుగులో మంచి సక్సెస్ వచ్చిం ది. కనుక తెలుగు లో వరుస సినిమాలు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లుగా అయితే చెప్పుకొచ్చింది. కానీ ఆమె చెప్పింది ఒకటి చేస్తుం ది మరొకటి. అయితే మృణాల్ మాత్రం సౌత్ సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపిస్తున్నట్లు అస్సలు కనిపించడం లేదని తెలుస్తుంది.. నాని సినిమా కూడా హిట్ అయితే పారితోషకం విషయంలో ఆమె మాటే నెగ్గుతుంది.

# ఎఫ్ 4పై లేటెస్ట్ బజ్.!



మన టాలీవుడ్ నుంచి ఉన్న ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్స్ లో అలాగే హిట్ ఫ్రాంచైజ్ లలో అయితే ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫ్రాంచైజ్ ఎఫ్ 2 సిరీస్ కూడా ఒకటి. మరి దర్శకుడు అనీల్ రావిపూడి వెంకీ మామ అలాగే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లతో స్టార్ట్ చేసిన ఈ హిలేరియస్ ఎంటర్టైనర్ ఫ్రాంచైజ్ సూపర్ హిట్ అయ్యింది. ఇక గత ఏడాది వచ్చిన ఎఫ్ 3 కూడా మంచి హిట్ కాగా దానికి సీక్వెల్ ఎఫ్ 4 ని కూడా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇక ఈ ఎఫ్ 4 పై లేటెస్ట్ బజ్ ఇప్పుడు తెలుస్తుంది. మరి ఈ చిత్రాన్ని అయితే అనీల్ ఇపుడు తాను చేస్తూ ఫుల్ కమర్షియల్ ప్రాజెక్ట్ భగవంత్ కేసరి తర్వాత అయితే ఇమీడియేట్ ప్రాజెక్ట్ గా స్టార్ట్ చేయనున్నాడట. దీనితో అయితే ఎఫ్ 4 పై ఓ క్లారిటీ వచ్చినట్టే అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో అయితే తమన్నా మెహ్రీన్ లు హీరోయిన్స్గా నటిస్తుండగా దిల్ రాజు బ్యానర్ లోనే ఈ సినిమా కూడా తెరకెక్కనుంది.

# 32 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే ఫ్రేమ్లో..



భారతీయ సినిమా రంగంలో ఇద్దరు దిగ్గజాలు 32 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే ఫ్రేమ్లో కని పించనున్నారని కోలీవుడ్లో ప్రచారం జరుగుతుంది. సూపర్ స్టార్ రజినీకాంత్ 170వ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ నటించనున్నా రనేది ఇప్పుడు వైరల్ అవు తుంది. వీటికి ప్రధాన మూలం తన 170వ సిని మాకు 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించనున్నారని రజనీ ప్రకటించడమే. భారీ బడ్జెట్తో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మించనున్నట్లు కూడా ఆయన తెలిపాడు. జైలర్ తర్వాత షూటింగ్ పనులు కూడా ప్రారంభమవుతాయని దర్శకుడు ప్రకటించాడు. దీంతో నటీనటుల ఎంపిక పై రోజుకో వార్త వస్తుంది. ఈ స్టార్స్ కలిసి తక్కువ సినిమాల్లో కనిపిం చినా.. వారి మధ్య మంచి స్నేహం, సత్సంబంధాలు ఉన్నాయి. కాబట్టి ఈ ప్రచారం నిజం కావచ్చనడంలో సందేహం లేదు. మూడు దశా బ్దాల క్రితం హమ్, అంధ కానూన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్ హిట్లను ఈ దిగ్గజ నటులు అందించిన విషయం తెలిసిందే.యదార్థ సంఘటనలే కథకు మూలం రజినీ కాంత్ 170 ఫిల్మ్ యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందించబడుతున్నట్లు సమా చారం. ఇందులో పోలీసు ఆఫీసర్గా ఆయన నటించనున్నారట. అని రుధ్ రవిచంద్రన్ సంగీతం అందించనున్న ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.